Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక : 189 | గురువారం, మార్చి 21 2024 | పేజీలు - 8 | వెల : 3 రూ/..

### తొలివిడత ఎన్నికలకు

# నోటిఫికేషన్ విడుదల

- ఎప్రిల్ 19న జరిగే ఎన్నికలకు నామినేషన్లు షురూ
- 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలు
- మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు




**న్యూఢిల్లీ,తెలంగాణ వీణ:** ఏప్రిల్ 19న పోలింగ్ జరగనున్న లోక్‌సభ తొలి విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ జారీతో బుధవారం నుంచే నామినేషన్‌ల పక్రియ ప్రారంభం అయ్యింది. బీహార్ మినహా తొలి విడత లోక్‌సభ ఎన్నికలు జరిగే మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నామినేషన్ దాఖలుకు ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చారు. బీహార్‌లో మాత్రం మార్చి 28 వరకు నామినేషన్‌ల దాఖలుకు అవకాశం కల్పించారు. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 28న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. బీహార్‌లో మార్చి 30న నామినేషన్‌ల స్క్రూటినీ జరగనుంది. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 30 నామినేషన్‌ల ఉపసంహరణకు తుదిగడువు. బీహార్‌లో నామినేషన్‌ల ఉపసంహరణకు ఏప్రిల్ 2 వరకు అవకాశం ఇచ్చారు. జూన్ 6తో సాధారణ ఎన్నికల పక్రియ సంపూర్ణంగా ముగియనుంది. తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అందులో తమిళనాడులోని మొత్తం 39 స్థానాలు, రాజస్థాన్‌లోని 12 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 8 స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని 6 స్థానాలు, ఉత్తరాఖండ్, అసోం, మహారాష్ట్ర ల్లోని ఐదేసి స్థానాలు, బీహార్‌లోని నాలుగు స్థానాలు, పశ్చిమబెంగాల్‌లోని మూడు స్థానాలు, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయల్లోని రెండేసి స్థానాలు, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, జమ్ముకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లోని ఒక్కో స్థానం ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్, జూన్ 1న తుది విడత పోలింగ్ నిర్వహించనున్నారు.

### హెూలీ వేడుకలకు ముస్తాబవుతున్న

# అయోధ్య రామాలయం

**అయోధ్య,తెలంగాణ వీణ:** ఐదువందల ఏళ్ల తర్వాత.. అయోధ్యలో హెూలీ పూర్ణిమ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ వేడుకలు చరిత్రలో నిలిచిపోనున్నాయి. మార్చి 25వ తేదీన జరగబోయే హెూలీ వేడుకలకు అయోధ్య రామాలయం ముస్తాబవుతోంది. ఆ రోజున ఆలయానికి విచ్చేసే భక్తులంతా.. బాలురామునితో కలిసి హెూలీ వేడుకలు జరుపుకోనున్నారు. ఈ పర్వదినం రోజున ఆలయ కమిటీ.. రామ్ లల్లా కు 56 రకాల వంటకాలను నైవేద్యంగా సమర్పించనున్నారు. ఈ నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టనున్నారు. రామమందిరంలో హెూలీ వేడుకలపై ట్రస్ట్ కార్యాలయ ఇన్ చార్జి ప్రకాష్ గుప్తా మీడియాతో మాట్లాడుతూ.. అయోధ్య



అంతటా ఆనందోత్సాహం నెలకొందని తెలిపారు. హెూలీ వేడుకల నిర్వహణకు రామమందిర ట్రస్ట్ సన్నాహాలు చేస్తుందన్నారు. హెూలీ వేడుకల నేపథ్యంలో ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. కాగా.. అయోధ్య రామమందిరం నిర్మాణానికి 2020, ఆగస్టు 5న మధ్యాహ్నం 12 గంటల 44 నిమిషాల 40 సెకన్లకు శంకుస్థాపన చేశారు. ఈ ఏడాది జనవరి 22న ప్రధాని నరేంద్రమోదీ ఆలయాన్ని ప్రారంభించి, రామ్ లల్లా విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేశారు. ప్రారంభోత్సవం జరిగిన మరునాటి నుంచీ నేటి వరకూ రామ్ లల్లాను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలి వస్తున్నారు. 2.77 ఎకరాల విస్తీర్ణంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు.

### మరో రెండురోజులు

# చల్లటి వాతావరణం



**హైదరాబాద్,తెలంగాణ వీణ:** మండుతున్న ఎండలకు జనం అల్లాడుతున్న తరుణంలో చల్లగాలులు, చిరుజల్లులు తెలుగు రాష్ట్రాల ప్రజలను పులకరించేలా చేశాయి. ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పులకు ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందారు. మూడురోజులుగా వాతావర ణం మొత్తం చల్లబడగా...మరోరెండురోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ తెలిపింది. జార్ఖండ్ నుంచి కోస్తా ఒడిస్సా మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో బుధ, గురువారాల్లో ఉత్తర కోస్తాంధ్రలో కొన్నిచోట్ల, దక్షిణ కోస్తాంధ్రలో ఒకట్రెండు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అల్లూరి జిల్లా, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు సైతం కురవనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని..ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కులీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల క్రింద , బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని..సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించింది.

# మంత్రిపొన్నం కాల్ రికార్డ్

### సోషల్ మీడియాలో వైరల్

**హైదరాబాద్,తెలంగాణ వీణ:** మంత్రి పొన్నం ప్రభాకర్ కాల్ రికార్డింగ్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం, చర్యలకు సిఎస్‌ను మంత్రి కోరడం సంచలనంగా మారింది. ఆ ఫోన్ కాల్‌లో మాట్లాడిన హనుమకొండ ఎమ్మార్వో కాల్ రికార్డ్ చేసి స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పంపించారని విస్తృతంగా ప్రచారం జరిగింది. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ.. ఎమ్మార్వో పై తెలంగాణ సీఎస్ శాంతికుమారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన ఫోన్ కాల్ రికార్డింగ్ చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డికి పంపించారని, వెంటనే ఆ అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. కల్యాణలక్ష్మి చెక్కులను హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పంపిణీ చేయించొద్దని మంతరి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు.

### మార్చి మాసాంతంలో

# వరుస సెలవులు

### బ్యాంకులకు ఆయా రాష్ట్రాల్లో హాలిడేస్

### హోలీ కారణంగా వరుసగా మూడ్రోజులు సెలవులు

**హైదరాబాద్,తెలంగాణ వీణ:** దేశంలో ముఖ్యమైన పండుగల్లో హోలీ ఒకటి. హోలీని దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా దేశం లోని చాలా రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ఇచ్చారు. దీనికి అదన ంగా మరో రెండు రోజులు, అంటే మొత్తం మూడు రోజులు సెలవులు రానున్నాయి. దేశవ్యాప్తంగా హోలీ పండుగను ఈ నెల 25న, సోమవా రంనాడు జరుపుకుంటారు. దీనికి ముందు 23వ తేదీన రెండో శనివా రం, 24వ తేదీన ఆదివారం కూడా బ్యాంకులు పని చేయవు. దీంతో వరుసగా 3 రోజులు సెలవులు వస్తున్నాయి. ఇకపోతే నెల 22 - 31 తేదీల మధ్య బ్యాంకులకు చాలా సెలవులు సిద్ధంగా ఉన్నాయి. బీహార్ డే కారణంగా మార్చి 22న బిహార్‌లోని బ్యాంకులకు సెలవు ఇచ్చారు. మార్చి 23న నాలుగో శనివారం, 24న ఆదివారం కారణంగా బ్యాంకు లు మూతపడతాయి. హోలీ కారణంగా వివిధ రాష్ట్రాల్లో మార్చి 25, 26, 27 తేదీల్లో బ్యాంకులకు హాలిడే వచ్చింది. ఆ తర్వాత గుడ్‌ఫ్రైడే, ఆదివారం ఉన్నాయి. ఈ లెక్కన, మార్చి 22 నుంచి 31 వరకు ఉన్న 10 రోజుల్లో బ్యాంకులు 8 రోజులు మూతబడి కనిపిస్తాయి. 22 మార్చి బీహార్ డే కారణంగా పట్నాలో బ్యాంకులు మూతబడతాయి. 23 మార్చి నాలుగో శనివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంక్‌లకు సెలవు ఉంటుంది. ఈ4 మార్చి ఆదివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంక్‌లు పని చేయవు.25 మార్చి హోలీ కారణంగా బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, ఇంఫాల్, కొచ్చి, కోహిమా, పట్నా, శ్రీనగర్, త్రివేంద్రం మినహా దేశంలోని బ్యాంకులకు సెలవు ప్రకటించారు. 26 మార్చి హోలీ లేదా యాయోసాంగ్ డే సందర్భంగా భోపాల్, ఇంఫాల్. పట్నాలోని బ్యాంకులకు సెలవు ఇచ్చారు. 27 మార్చి హోలీ కారణంగా పట్నాలో బ్యాంకులను మూసేస్తారు. 29 మార్చి గుడ్ ఫ్రైడే కారణంగా అగర్తల, గౌహతి, జైపూర్, జమ్ము, సిమ్లా, శ్రీనగర్ మినహా దేశంలోని బ్యాంకులకు సెలవు ప్రకటించారు. 31 మార్చి ఆదివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంక్‌లు పని చేయవు .

### రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మోడీ

# అభినందనలు

- అధ్యక్ష ఎన్నికల్లో మరోమారు విజయంతో ఫోన్‌కాల్
- ఇరుదేశాల మధ్య సత్సంబంధాల కొనసాగింపునకు అంగీకారం
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెస్కీకి కూడా మోడీ ఫోన్



**న్యూఢిల్లీ,తెలంగాణ వీణ:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఫోన్ కాల్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రష్యా ప్రజల శాంతి, పురోగతి, శ్రేయస్సును ఆకాంక్షించారు. ఇరువురు నాయకులు రానున్న రోజుల్లో భారత్, రష్యాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు. వారు రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ఇందుకు సంబంధించిన పోస్ట్ చేశారు. 'రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడాను. రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికైనందుకు అభినందనలు తెలియ జేశాను. రాబోయే రోజుల్లో భారత్-రష్యా ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు కలిసి పనిచేయడానికి నిర్ణయించాం' అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికలలో పుతిన్ అద్భుతమైన విజయం సాధించారు. 70 శాతం ఎలక్టోరల్ ప్రొటోకాల్‌ల ప్రాసెసింగ్ ఆధారంగా అత్యధికంగా 87.17 శాతం ఓట్లు సాధించి, పుతిన్ దేశ నాయకుడిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. రన్నరప్‌గా నిలిచిన కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి నికోలాయ్ ఖరిటోనోవ్ 4.1 శాతం ఓట్లు పొందగా, న్యూ పీపుల్ పార్టీకి చెందిన వ్లాడిస్లావ్ దావన్‌కోవ్ 4.8 శాతంతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌ని ఉపయోగించారు. మొదటిసారిగా దీనిని అమలు చేశారు. ఇకపోతే ఏడాదికిపైగా సాగుతున్న ఉక్రెయిన్ - రష్యా యుద్ధ నేల అధినేతలతో ప్రధాని మోదీ బుధవారం సుదీర్ఘంగా మాట్లాడారు. ఇరు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న సమయంలో తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్లో మాట్లాడి.. తరువాత ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు వోలోదమిర్ జెలెన్స్కీతో ఫోన్లో సంభాషించారు. పీఎంవో తెలిపిన వివరాల ప్రకారం.. జెలెన్స్కీతో ప్రధాని మోదీ ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతంపై ప్రధానంగా చర్చించినట్లు, ఉక్రెయిన్ - రష్యా యుద్ధాన్ని ఆపి దౌత్య చర్చలకు రావాలని మోదీ కోరినట్లు తెలుస్తోంది. శాంతియుత చర్చల కోసం భారత్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ ప్రజలకు భారత్ చేస్తున్న మానవతా సాయాన్ని అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రశంసించారు. ఇరు దేశాలు ఎప్పటికీ పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించారు.




### తెలంగాణ గవర్నర్‌గా

# రాధాకృష్ణన్ ప్రమాణం

**హైదరాబాద్,తెలంగాణ వీణ:** తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధా కృష్ణన్.. అదనంగా తెలంగాణ బాధ్యతలు స్వీకరించారు. రాధాకీస్ణన్ తెలంగాణకు ఇప్పుడు మూడో గవర్నర్ కావడం విశేషం. ఇప్పటి వరకు బాధ్యతలు చేపట్టిన ముగ్గురు కూడా తమిళనాడు వారే కావడం మరో విశేషం. తమిళిసై రాజీనామా నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయన్ను నియమించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. 1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్.. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం విడుదల

### రైతులంటే మీకెందుకింత

# చిన్నచూపు

### కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,తెలంగాణ వీణ:** రైతు లంటే కాంగ్రె స్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్న చూపు అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని.. వడగళ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. దిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప.. గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా? వాళ్ల ఆర్తనాదాలు వినిపించవా? ఎన్నికల గోలతప్ప.. ఎన్నో కష్టాలు పడుతున్న శ్రామికులపై కనికరం లేదా? సీట్లు, ఓట్ల పంచాయితీ తప్ప.. అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా అంటూ విమ ర్శలు సంధించారు. ప్రజాపాలన అంటే 24/7 ఫక్తు రాజకీయమేనా? పార్టీ ఫిరా యింపులపై ఉన్న దృష్టి.. పంటనష్టంపై లేదెందుకు? దెబ్బతిన్న పంటలను పరిశీలించే తీరిక లేదా? హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొడుతున్న మీకు.. రైతుల సమస్యలు వినే ఓపిక లేదా? ఇంతకాలం పచ్చని పైర్లు ఎండుతున్నా.. ఇవ్వడం చేతకాలేదు.

# డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను అణచివేస్తాం

**సమాజంలో మత్తు పదార్థాలకు స్థానం లేదు**
**: రాచకొండ సీపీ తరుణ్ జోషి**
**యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి**





**తెలంగాణవీణ, మల్కాజిగిరి** రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా , వినియోగంపై మీద ఉక్కు పాదం మోపుతామని కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ పేర్కొన్నారు. నేరెడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో నిషేధిత డ్రగ్స్ కేసుల దర్యాప్తులో అనుసరించవలసిన విధానాల మీద రాచకొండ పోలీసు సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. నిషేధిత మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిది అని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ పేర్కొన్నారు. తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత యొక్క బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారనీ,శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయన్నారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. నిషేధిత డ్రగ్స్ , మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. పలు రకాల సామాజిక మాధ్యమాలు, సినిమాల వంటి వాటిలో చూసి డ్రగ్స్ వాడడం పట్ల ఆకర్షణకు లోనయి పిల్లలు తమ జీవితం నాశనం చేసుకోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

శిక్షణలో నేర్పించే అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాలని, %చీణూూ% చట్టం అమలు తీరు పట్ల దర్యాప్తు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద కేసులు నమోదు చేయాలని, %చీణూూ% చట్టం-1985 ప్రకారం దర్యాప్తు విధానాలను పాటించాలని, నేరస్తులకు గరిష్ఠ స్థాయి శిక్ష పడేలా చూడాలని అన్నారు. నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కూడా ప్రమాదంలో పడుతోందని, డ్రగ్స్ సరఫరా వల్ల వచ్చే డబ్బు అంతిమంగా తీవ్రవాదానికి సహాయం చేస్తూ , దేశ అంతర్గత భద్రతను సవాలు చేస్తోందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా మరియు వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.చెక్ పోస్టుల వద్ద క్రమం తప్పకుండా చేస్తున్న తనిఖీలతో పాటు, ప్రత్యేక ఎస్ఓటి బృందాలు ఏర్పాటు చేసి చేపడుతున్న ఆపరేషన్ల ద్వారా ఎన్నో గంజాయి, ఓపియం, హెరాయిన్ వంటి ఇతర నిషేధిత డ్రగ్స్ సరఫరా ముఠాలను పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలను అణచివేయాలని, వారి మీద పిడి చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రవాణాపై దాడులు నిర్వహించి అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు. యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల అవగాహన కల్పించేలా కళాశాలల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ అప్పీలేట్ ట్రిబ్యునల్ ప్రతినిధి రంగనాథం, ఏసిపి సీసీఆర్బి రమేష్, ఐటీ సెల్ ఏసిపి నరేందర్ గౌడ్, ఇన్స్పెక్టర్లు, రాచకొండ స్టేషన్ రైటర్లు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీస్వర్ణహరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**తెలంగాణ వీణ/నాచారం:** బాటసారుల దహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. నాచారం ఎర్రగుంటకు చెందిన శ్రీస్వర్ణ హరి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో నాచారం వైజయంతి వద్ద మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సాయిజన్ శేఖర్ కేంద్రాన్ని ప్రారంభించి బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో - శ్రీస్వర్ణ హరి చారిటబుల్ ట్రస్ట్ హరిబాబు, బీఆర్ఎస్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ స్థానిక నాయకులు కట్టబుచ్చన్న గౌడ్, యాదగిరి, శివకుమార్, మౌ హిందర్, సిధి మల్ల, ప్రతాప్, శంకర్, అనిల్, కర్ణ, నాగరాజు, గద్ద క్రాంతి, శ్యామ్, సాయిరామ్, రఘు, సుశాంత్, మూర్తి, మహెందర్ పొన్నాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా కల్లోజి శ్రీనివాస్

- ఆయన సేవలను కొనియాడిన మీడియా మిత్రులు
- కొత్తగూడెం క్లబ్ లో జన్మదిన వేడుకలు





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**
సీనియర్ జర్నలిస్ట్ కల్లోజి శ్రీనివాస్ జర్నలిస్టులకు ఆపద్బాంధవుడు అని పలువురు మీడియా మిత్రులు కొనియాడారు. బుధవారం టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం క్లబ్లో కల్లోజి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కల్లోజి శ్రీనివాస్ కి పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కల్లోజి శ్రీనివాస్ ఇటు మీడియా మిత్రులకు అటు నిరుపేదలకు పలు సందర్భాల్లో సేవలు అందించడం జరిగిందని ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. తర్వాత అనాథ ఆశ్రమానికి కల్లోజి శ్రీనివాస్ రెండు ఎయిర్ కూలర్లను వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిచెరువు కబ్జాలను తొలగించాలని ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ కు వినతి



**తెలంగాణవీణ, మల్కాజిగిరి** యాప్రాల్ నాగిరెడ్డి గొలుసుకట్టా చెరువు స్థలంలో వెలిసిన కబ్జాల తొలగించాలని కోరుతూ జేఏసీ నాయకులు రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ జి. చెన్నారెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. చెరువు నాలా సర్వే నెం. 14, 32,47 ను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని కోరారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు - మన చెరువు పథకంలో బాగంగా ఇక్కడి చెరువును పరిరక్షించాలని పోరాడుతున్నామన్నారు. నాగిరెడ్డి గొలుసు కట్ట చెరువు 19.50 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదనీ, నేడు పూర్తిగా కుదించుకుపోయి కుంటగా మారిందన్నారు. గతంలో చెరువు నాలా స్థలంలో వెలిసిన నిర్మాణాలను అధికారులు తొలగించినా తిరిగి నిర్మాణం చేపట్టారన్నారు. నాగిరెడ్డి చెరువు పరిరక్షణ కు తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, కె.రాంరెడ్డి, నర్సింహాగౌడ్, వినోద్, సంతోష్ యాదవ్ చెన్నారెడ్డి కలిసి వినతి పత్నాన్ని అందించంగా వెంటనే ఆయన స్పందించి చెరువు స్థలంలో వెలిసిన నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్ కు సూచించినట్లు జేఏసీ నేతలు తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలువనున్నామని తెలిపారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత



**తెలంగాణవీణ, కీసర:** కీసర మండల పరిధిలోని చీర్యాల గ్రామంలోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. చీర్యాల గ్రామపరిదిలోని సర్వే నెంబరు 59లోని ప్రభుత్వ స్థలంలో వెలిసిన తొమ్మిది నిర్మాణాలను కూల్చివేశారు. పోలీసుల బందోబస్తుల మద్య అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ స్థలాలను అక్రమించి నిర్మాణాలు చేపడితే సహించేదిలేదని తహసీల్దార్ అశోక్ కుమార్ హెచ్చరించారు.

## ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు

### మౌలాలీ డివిజన్ లో అన్నదానం...



**తెలంగాణవీణ, మల్కాజిగిరి** మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం మౌలాలి డివిజన్లోని ఓల్డ్ సఫిల్ గుడా భజన మండలి, షఫీ నగర్ ,గాంధీ నగర్ లో స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ గారి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మోహన్ యాదవ్,శివ, బిజెపి శీను,జహంగీర్ నటరాజ్ శివ పాల్గొన్నారుఘనంగా జరిగింది. మోహన్ యాదవ్,శివ,కిరణ్, బిజెపి శీను,జహంగీర్ నటరాజ్ శివ పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి కళ్యాణ మహొత్సవానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే,



**తెలంగాణ వీణ / ఉప్పల్** ఉప్పల్లోని శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక భక్తి కార్యక్రమాలు జరుగుతున్నాయి. మహా సామ్రాజ పట్టాభిషేకం మహొత్సవాన్ని పురస్కరించుకొని సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణ మహొత్సవం ఘనంగా జరిగింది.
ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముష్యం శ్రీనివాస్ ఆకుల మహేందర్ , జట్ట కిషోర్ బాషాపల్లి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## సన్ సిడ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం





**తెలంగాణవీణ, కాప్రా:** ఉచిత వైద్యశిబిరాలను విరివిగా నిర్వహించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులు ముందుకు రావటం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కుషాయిగూడ లోని సన్ సీడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బుదవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలోఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్న డాక్టర్ అన్వేష్ ను అభినందించారు. వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక బాధ్యతతో సేవలందిస్తున్న సన్ సీడ్ యాజమాన్యం చేస్తున్న సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. సన్ సీడ్ హాస్పిటల్ సేవలను క్షేత్రస్థాయిలో విస్తరించి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డాక్టర్ అన్వేష్, డాక్టర్ బానుచందర్, డాక్టర్ స్వాతి, డాక్టర్ పావని లు వైద్య శిబిరంలో పాల్గొని వైద్యసేవలందించారు. శిబిరంలో బిపి, షుగర్, థైరాయిడ్, గైనకాలజీ, డెంటల్, డెర్మటాలజీ తదితర సమస్యలకు సలహాలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సన్ సీడ్ హాస్పిటల్ సిబ్బంది కాప్రా లయన్స్ క్లబ్ ప్రతినిధులు సురేష్ కుమార్, హరీష్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీదేవిలు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి ఎమ్ పి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించుకుందాం

### ఎమ్మెల్యే..మాధవరం కృష్ణారావు



**తెలంగాణ వీణ - కూకట్ పల్లి...** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో, బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ,నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, కూకట్ పల్లి నియోజకవర్గం వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న నాటి మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి, నిధులు విడుదల చేసి అభివృద్ధికి సహకరించారని, దీనికి కృతజ్ఞతగా మనందరం తిరిగి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అలాగే డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశాలకి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై పాదయాత్ర



**తెలంగాణ వీణ – కూకట్ పల్లి...** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ లోని సేవాలాల్ నగర్ మరియు రాఘవేంద్ర నగర్ లలో నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్ పాదయాత్ర నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సత్యం శ్రీ రంగం, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు , తూము వేణు, నాగిరెడ్డి, శేరి సతీష్ రెడ్డి, కృష్ణ రాజపుత్, సాదు ప్రతాప్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, మేకల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు పుష్పరెడ్డి, జ్యోతి, రేష్మ కృష్ణవేణి, రమాదేవి పాల్గొన్నారు.

## గుఱ్ఱపు డెక్కను తొలగిస్తున్న ఎంటమాలజి సిబ్బంది




**తెలంగాణ వీణ – కూకట్ పల్లి....** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, ఎల్లమ్మ చెరువులో పేరుకుపోయిన గుఱ్ఱపు డెక్క ను,కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు, మరియు కూకట్పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ సంధ్య గారి సూచనలతో జి హెచ్ ఎమ్ సి ఎంటమాలజి సిబ్బంది, హిటాచి మిషన్ సహాయంతో మరియు సిబ్బందితో తొలగించడం జరుగుతుందిఎల్లమ్మ చెరువు లో పరిసర ప్రాంతాల నుండి వచ్చి చేరే డ్రైనేజ్ మురుగు నీరు తో అలాగే , గుఱ్ఱపు డేక్క ఆకును ,చెరువు పరిసర కాలనీల ప్రజలు ,మురుగు నీటి కంపు వాసనతో,దోమల బెడద తో ఇబ్బంది పడుతున్నట్లుగా ఫిర్యాదు లు అందడంతో, కూకట్పల్లి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్ ఆదేశాల మేరకు మరియు కూకట్పల్లి జోన్ సీనియర్ ఎంటమాలాజిస్టు సంధ్య సూచనలతో ఎల్లమ్మ చెరువులో గుర్రపు డెక్క ఆకును తొలగిస్తున్న సిబ్బంది, ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ ఉషారాణి,ఎంటమాలాజీ సూపర్ వైజర్లు డి నరసింహులు, మహేందర్ రెడ్డి, ఎంటమాలాజీ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రామంతపూర్ బిజెపి నాయకులు , చెల్లోజు ఎల్లా చారి



**తెలంగాణ వీణ / ఉప్పల్** తెలంగాణ ఉద్యమ కెరటం, మాజీ మంత్రి భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి జనహృదయనేత ఈటెల రాజేందర్ అన్న పుట్టినరోజు సందర్భంగా శామీర్ పేట్ లోని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీ కి బహుమతిగా ఇస్తామని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ , ఓబీసీ రాష్ట్ర నాయకులు బొమ్మ గోని రఘుపతి గౌడ్ ,హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి ,కుంభం శ్రీనివాస్, కట్ట భాస్కర్ ,ఆలే నరేందర్, తాటికంటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు,

## ప్రజా దర్బార్ కు విశేష స్పందన, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్,పరమేశ్వర్ రెడ్డి





**తెలంగాణ వీణ / ఉప్పల్** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కు విశేష విశేష స్పందన లభిస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజా దర్బార్ కు విచ్చేసి తమ సమస్యలు చెప్పుకుంటున్నట్టుగా తెలిపారు. ఉప్పల్లోని పరమేశ్వర్ రెడ్డి నివాసంలో బుధవారం జరిగిన ప్రజా దర్బార్ కు కాప్రా, ఏఎస్ రావు నగర్, చర్లపల్లి, నాచారం, మల్లాపూర్, హౌసింగ్ బోర్డ్, హబ్సిగూడ, రామంతపూర్, చిలుకానగర్, ఉప్పల్ డివిజన్ల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కాలనీలలో నెలకొన్న సమస్యలతో పాటు ఇతర అన్ని రకాల సమస్యలను ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కుంటున్నారు.

# మల్కాజిగిరి మేనిఫెస్టో రిలీజ్

### మోదీ గ్యారంటీ.. ఈటల ష్యురిటీ పేరిట విడుదల

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి మేనిఫెస్టోను ' మోదీ గ్యారంటీ, ఈటల ష్యురిటీ పేరుతో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ విడుదల చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారవివరాలు, భారతీయ జనతా పార్టీ పథకాలతో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ ను సైతం రిలీజ్ చేశారు. బుధవారం ఈటలరాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శామీర్ పేట నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రంలో మేనిఫెస్టో, క్యు.ఆర్ కోడ్ విడుదల చేసారు. ఈకార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్కే శ్రీనివాస్ తో పాటు పలువురు బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఏడు అంశాలతో మేనిఫెస్టో విడుదల.

మోదీ గ్యారంటీ ఈటెల షూరిటీ పేరుతో పాంప్లెట్ విడుదల.

వికసిత మల్కాజ్గిరి,స్వచ్ఛ మల్కాజ్గిరి,స్కిల్డ్ మల్కాజ్గిరి, ఆరోగ్య- ఆయుష్మాన్ మల్కాజ్గిరి, ఆత్మ నిర్భర నారీశక్తి మల్కాజ్గిరి,డిజిటల్ మల్కాజ్గిరి,మేక్ ఇన్ మల్కాజిగిరి పేరుతో మేనిఫెస్టో.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మే 13 వ తేదీన దేశవ్యాప్తంగా ఎన్నికల్లో భాగంగా ఎన్నికల శంఖారావంను మల్కాజిగిరిలో ప్రధానమంత్రి మోడీ ప్రారంభించారు. యావత్ తెలంగాణ మోది ఆలోచనతో 370 సీట్లకు పైగా బీజేపీ సొంతంగా గెలవాలనే నినాదన్ని నిజం చేయాలని.. దాంట్లో మల్కాజిగిరి కూడా ఉండాలని చెప్పి వారు సమర శంఖం పురించినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడిగా నా చరిత్ర మీ కళ్ళ ముందు కదలాడుతుందన్నారు. తొలి ఆర్థిక మంత్రిగా, కరోనా సమయంలో ఆరోగ్య మంత్రిగా పనిచేసిన విషయాన్ని పరిశీలించారు.మల్కాజ్గిరిలో పార్లమెంట్ అభ్యర్థిగా నేను మీ ముందుకి వచ్చాను. ఇక్కడ బిగ్గెస్ట్ ఛాలెంజ్ నిరుద్యోగం.భారత ప్రభుత్వ సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ సంస్థలతో మేక్ ఇన్ ఇండియా, మేడిన్ ఇండియా నినాదంతో ఈ నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఈటల స్పష్టంచేశారు.

హైదరాబాదులో పేదవారికి స్థలం కొనే భాగ్యం లేకుండా పోయింది. సొంత ఇంటి కలగానే మిగిలింది. కేంద్ర ప్రభుత్వం 2 లక్షల 37 వేల ఇల్లు మంజూరు చేసిన వాటిని నిర్మించి పేదలకు పంచడంలో గత ప్రభుత్వం విఫలమైంది. పొట్ట చేత పట్టుకొని ఉపాధి కోసం హైదరాబాదుకు వచ్చిన పేదలతో సహా ఇక్కడ ఉండేవారికి సొంత ఇంటి కల నెరవేర్చడంలో భారతీయ జనతా పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా కృషి చేస్తాను అని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. వైద్యం మీద పెట్టే ఖర్చు అనుకోకుండా వచ్చి పడే పిడుగు లాంటిది. పేదవారికి వైద్య అవసరాల కోసం డబ్బులు లేక అప్పులు చేసి వైద్యం చేయించుకోవడం





మనుషులను పోగొట్టుకోవడం జరుగుతుంది. ఆయుష్మాన్ భారత్ , ఎయిమ్స్ తో పాటువైద్య సౌకర్యాల కల్పనలో మరింత చేరువ చేస్తానని ఈటల హామీ ఇచ్చారు.స్థానికంగా డ్రైనేజ్ , రోడ్లు, ట్రాన్స్పోర్ట్ అస్తవ్యస్తంగా ఉన్నాయి.కేంద్రంలో మోడీ గారి సర్కారు ఉంది కాబట్టి దరఖాస్తు పెట్టి దండం పెట్టే అవసరం లేకుండా మీ బిడ్డగా వాటిని పరిష్కారం చేస్తాను హామీ ఇస్తున్నానన్నారు.

# సమస్యల వలయంలో కుషాయిగూడ ఆరోగ్యఉపకేంద్రం

## గర్భిణీలకు తప్పని తిప్పలు... పట్టించుకోని అధికారులు...

**తెలంగాణవీణ, కాప్రా** కుషాయిగూడ ఆరోగ్య ఉపకేంద్రం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. ఇక్కడికి వచ్చే గర్భిణీలు, చిన్నారులతో పడరాని పాట్లు పడుతున్నా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఇక్కడి ఉపకేంద్రం గొదాంగా మారిందని తెలిసిన జిల్లా అధికారులు హుటా హుటినా చేరుకుని ఆసుపత్రి పరిసరాలను పరిశీలించినా పరిస్థితిమాత్రం చక్కబడలేదు. ఇక్కడి ఆరోగ్య ఉపకేంద్రానికి ప్రతీ సోమ, బుధ, శుక్రవారలలో వందల సంఖ్య లో గర్భిణీ స్త్రీలు , వాక్సిన్ కొరకు చిన్నారులను తీస్కొని బాలెంత తల్లులు వస్తుంటారు. అయితే వారికి కావల్సిన కనీస సౌకర్యాలు లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూర్చోడానికి కుర్చీలు, బల్లలు లేక కింద నెలమీద కూర్చొని ఇబ్బంది పడుతున్నారని కుషాయిగూడ వెల్ఫేర్ ఆసోసియేషన్ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందనీ, అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఎక్కడి సమస్యలక్కడే...**

కుషాయిగూడ ఆరోగ్య ఉపకేంద్రం ప్రధాన ద్వారానికి ఇరుపక్కల అక్రమంగా పార్కింగ్ స్థలానికి ఆక్రమించుకుని వ్యాపారాలు కొన సాగిస్తున్నారు. దీంతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి పార్కింగ్ సౌకర్యం లేకుండా పోతుందని పలువురు వాపోతున్నారు. అసలే అంతంతమాత్రన ఉన్న ఆరోగ్యకేంద్రానికి సరైన సౌకర్యాలు కల్పించకపోవటంతో వచ్చే గర్భిణీ స్త్రీలు, మహిళలు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. కూర్చోవడానికి కుర్చీలు లేకపోవటంతో గంటల తరబడి బాలింతలు నిలబడి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక్కడి సమస్యలపై జిల్లా వైధ్యాధికారి ఉపకేంద్రాన్ని సందర్శించి తగిన చర్యలు తీసుకుంటామన్నా





ఇంతవరకు ఎక్కడి సమస్యలక్కెడే ఉండటం గమనార్హం.

**ఉపకేంద్రానికి దాతల సహాకారం....**

కుషాయిగూడ ఆరోగ్యఉపకేంద్రంలో నెలకోన్న పరిస్థితిని గమనించి తన వంతుగా గర్భిణీలు కూర్చునేందుకు అవసరమైన బల్లలను అందించేందుకు మాణికంఠ ప్లాస్టిక్స్ యజమాని సంతోష్ ముందుకోచ్చి ఔదర్యాన్ని చాటుకున్నారు. ఉపకేంద్రానికి వచ్చే తల్లులు, పిల్లలు కూర్చోవడానికి అవసరమైన సిమెంట్ బల్లలు తన సొంత ఖర్చులతో వేయిస్తానన్నారు. ఈ సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు చక్రపాణిగౌడ్, బాబుగౌడ్, చల్లావెంకటేష్, యాదయ్యులు సంతోష్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



### పీర్జాదిగూడ బి ఆర్ ఎస్ నాయకులను కలిసిన
## మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

**తెలంగాణ వీణ / ఉప్పల్:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి కి పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏంపల్ల అనంత రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండారి రవీందర్, జావీద్ ఖాన్, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్





**తెలంగాణ వీణ / ఉప్పల్** తెలంగాణ గవర్నర్ గా నియమితులైన ప్రస్తుత ఝార?ండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ నాడర్( గౌడ్) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గా రాజ్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గవర్నర్ ను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షుడు పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్, కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,తలసాని శ్రీనివాస్ యాదవ్, బుర్ర వెంకటేశం గౌడ్ ఐఏఎస్, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ తెలంగాణ బిజెపి ఓబీసీ మోర్చా గీతా గౌడ సెల్ రాష్ట్ర కన్వీనర్ సర్దార్ సర్వాయి పాపన్న సేన రాష్ట్ర అధ్యక్షుడు ,కిరణ్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ రాష్ట్ర కోకన్వీనర్.

## రామంతపూర్ లో అసాంఘిక కార్యక్రమాలు అరికట్టాలి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి



**తెలంగాణ వీణ / ఉప్పల్** రామంతపూర్ లోని బాగయత్,చిన్న చెరువు ప్రాంతం బగాయాత్ డీమార్ట్ ప్రాంతం లలో జరుగుతున్న అసాంఘిక, సంఘ విద్రోహ కార్యక్రమాలు గంజాయి సేవించడం, మందు తాగడం, యువత వారి భవిష్యత్తును పాడు చేసుకోవడం, కన్నవారికి బాధ పెట్టడం, అక్కడ వాకింగ్ వచ్చే వారిని బెదిరించడం, చిన్న వయసులోనే పలు రోగాల బారిన పడి చనిపోవడం. ఇవన్నీ అరికట్టాలని బుధవారం రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఉప్పల్ పిఎస్ లో మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి కి కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఎసిపి చక్రపాణి స్పందిస్తూ జరుగుతున్న కార్య క్రమాలన్నీ వెంటనే పోలీస్ పెట్రోలింగ్ పెంచి వాటిని అరికడదామని, దానిపై ఒక అవగాహన సదస్సు పెట్టి పిల్లలను మార్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

వారితో పాటు కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు, సంకూరి కుమారస్వామి,ఏలే నరేందర్, సంగి స్వామి యాదవ్, కంద కట్ల దయానంద రెడ్డి, తాటి కంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ కలయిక

## 50 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

**తెలంగాణ వీణ/అచ్చంపేట,** అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 50ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. బుదవారం పట్టణంలో ని పాఠశాల ఆవరణలో




కలుసుకుని ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 50 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందాలనికి అవదులు లేకుండా పోయింది. ఈకార్యక్రమంలో ఉమామహేశ్వర ఆలయ కమిటీ ఛైర్మెన్ కందూరు సుదాకర్, చంద్రకుమార్, విద్యాసాగర్?, లక్ష్మనాచారి, బందగి, హరికుమారి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## చిల్కనగర్ చౌరస్తాలో ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు, డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్

**తెలంగాణ వీణ / ఉప్పల్ :** చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిలుకానగర్ చౌరస్తాలో బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బిజెపి సీనియర్ నాయకులు గొంగులూరి శ్రీనివాస్ శర్మ, గోనె అంజయ్య, భరత్ రెడ్డి పాల్గొన్ని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ పోరుబిడ్డ తెలంగాణ ఉద్యమసారథి పేదబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ నాయకుడు ఈటెల రాజేందర్ తెలంగాణ సాధన తర్వాత రాష్ట్ర మంత్రిగా ప్రజలకు ఎంతోసేవ చేశారని కరోనా కష్టకాలంలో కూడా తన సేవలు అందించారని ఇప్పుడు మల్కాజిగిరి





పార్లమెంట్ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో మన మల్కాజిగిరి నుంచి ఒక సైనికుడిని పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకను పంపిద్దాం అని ఈటెల రాజేందర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని గోనె శ్రీకాంత్ అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు యువ మోర్చ అధ్యక్షులు డప్పు దత్తసాయి, ఓబిసి మోర్చా అధ్యక్షులు గొట్టి ముక్కల ప్రదీప్ కుమార్, ఎస్టీ మోర్చ అధ్యక్షులు సుమన్ నాయక్, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు కొట్టం ఉపేందర్ రెడ్డి, అశ్విన్ కుమార్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రభావతి, నక్కబోయిన కేశవులు, ఆరగంటి రాజేష్, అజయ్ గుప్తా, సంపతి సుదర్శన్ రెడ్డి, పోలోజు శ్రీనివాస్ చారి, అభినయ్, నిఖిల్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ పిటిషన్‌పై విచారణ..

## ఈడీ స్పందన కోరిన ఢిల్లీ హైకోర్టు..

**హైదరాబాద్ :** మద్యం పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు విచారణకు రావాలంటూ సమన్లు పంపింది. ఇప్పటి వరకు తొమ్మిది సార్లు సమన్లు పంపగా.. ఆయన విచారణకు గైర్హాజరయ్యారు. ఈడీ సమన్లను ఢిల్లీ హైకోర్టులో సీఎం సవాల్ చేసిన విషయం తెలిసిందే. ఈడీ తనకు సమన్లు పంపడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు ఈ మేరకు హైకోర్టు ఈడీ స్పందన కోరింది. కేసు విచారణను ఏప్రిల్ 22వ తేదీకి వాయిదా వేసింది.విచారణ సమయంలో కోర్టు ఈడీ ఎదుట సీఎం ఎందుకు హాజరుకావడం లేదని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీని కోర్టు ప్రశ్నించింది. ఈడీ అరెస్టు చేసే అవకాశం ఉందని.. అరెస్టు నుంచి భద్రత కల్పిస్తే విచారణకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈడీ మొదటి సమన్ల సమయంలోనే వ్యక్తులను అరెస్టు చేస్తుందా? అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. గతంలో ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్‌లను ఈడీ ఇదే రీతిలో అరెస్టు చేసిందని తెలిపారు.ఈడీ, సీబీఐ పదే పదే సమన్లు జారీ చేస్తున్నాయని.. ఇది రాజకీయంగా మాత్రమేనని ఆరోపించారు.

ఇటీవల ట్రయల్ కోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈడీ ఫిర్యాదు నేపథ్యంలో ఆయన బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దివ్య మల్హోత్రా బెయిల్ మంజూరు చేశారు. ఈడీ సమన్లు గౌరవించాల్సిన బాధ్యత కేజ్రీవాల్‌కు ఉందని మేజిస్ట్రేట్ వ్యాఖ్యానించారు. మనీలాండరింగ్ కేసు సమన్లు సమన్లు జారీ చేసినా



హాజరుకాకపోవడంతో కేజ్రీవాల్‌పై ఈడీ కోర్టులో ఫిర్యాదు చేసింది.

# వివాహిత మహిళతో పారిపోయిన వ్యక్తి..

## మూత్రం తాగించడంతోపాటు, చెప్పులు నాకించారు

**భోపాల్:** వివాహిత మహిళతో కలిసి ఒక వ్యక్తి పారిపోయాడు. ఈ నేపథ్యంలో కొందరు ఆ వ్యక్తిని కొట్టడంతోపాటు బలవంతంగా మూత్రం తాగించారు. అలాగే చెప్పులు నాకించారు. ఆ మహిళతో కూడా చెప్పుతో కొట్టించారు. ఈ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జాయినీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భట్‌పచ్లానా పోలీస్ స్టేషన్ పరిధిలోని భిలే?డి గ్రామంలో బంజారా కమ్యూనిటీకి చెందిన వివాహిత మహిళతో కలిసి ఒక వ్యక్తి పారిపోయాడు.కాగా, ఆ జంటను పట్టుకున్న ఆ మహిళ కుటుంబ సభ్యులు ఆ వ్యక్తి పట్ల దారుణంగా వ్యవహరించారు. అతడ్ని కొట్టడంతోపాటు మెడలో చెప్పుల దండ వేశారు. బాటిల్‌లో ఉన్న మూత్రాన్ని బలవంతంగా తాగించారు. ఆ మహిళతో అతడ్ని చెప్పుతో కొట్టించారు. చెప్పులు నాకించడంతోపాటు ఒక చెప్పు తలపై ఉంచాలని బలవంతం చేశారు. అలాగే అర గుండు కొట్టించడంతోపాటు మీసాన్ని సగం వరకు తీయించారు.మరోవైపు ఈ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో పోలీసులు స్పందించారు. మూడు, నాలుగు రోజుల కిందట ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. బాధిత వ్యక్తిని సంప్రదించినట్లు చెప్పారు. అయితే ఫిర్యాదు చేసేందుకు అతడు నిరాకరించినట్లు వెల్లడించారు. అయినప్పటికీ ఈ సంఘటనపై చట్టపరంగా చర్యలు చేపడతామని పోలీస్ అధికారి తెలిపారు.



# వంద రోజుల పాలనలో దందాలు తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదు

**హైదరాబాద్ :** వంద రోజుల కాంగ్రెస్ పాలనలో వసూళ్లు, దందాలు తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదు. సీఎం స్థాయి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు వసూళ్లకు పాల్పడుతూ ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్‌పై మండిపడ్డారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గర్‌పల్లి గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలనుపరిశీలించి మాట్లాడారు.

నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రెండు లక్షల ఎకరాల్లో



పంటలు ఎండిపోయి రైతులు ఏడుస్తుంటే ఏ ఒక్క మంత్రికి, ఎమ్మెల్యేలకు సోయలేదన్నారు. రెండు తడులు నీళ్లు అందిస్తే పంటలు గట్టెక్కేవి, కానీ, జిల్లా మంత్రులకు ఆ ఆలోచన లేదన్నారు. రైస్ మిల్లర్లను, క్రషర్ ఓనర్లను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు.జిల్లా మంత్రులు ఇసుక దందాలో తలమునకలయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతవరకు ప్రభుత్వ పరంగా ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించలేదని మండిపడ్డారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఎంఐఎం నాయకుల ఆగ్రహం

**హైదరాబాద్ :** రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఎంఐఎం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఏఏ మీద కాంగ్రెస్ ప్రభుత్వం స్టాండ్ ఏంటని ఓ ముస్లిం నాయకుడు కోమటిరెడ్డిని ప్రశ్నించారు. ఆ నాయకుడి మెడలో ఎంఐఎం పార్టీ కండువా ఉండడంతో.. ఎంఐఎం నాయకులతో తాను మాట్లాడనని కోమటిరెడ్డి అన్నారు. మర్యాద ఇవ్వాలని కోమటిరెడ్డి ముస్లిం నాయకులకు సూచించారు. దీంతో కోపంతో ఊగిపోయిన సదరు నాయకుడు.. అసలు మీకు ఎందుకు రెస్పెక్ట్ ఇవ్వాలంటూ ప్రశ్నించారు.

అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకొని ముస్లిం నాయకుడిని పక్కకు లాగి, పోలీసు వాహనంలో ఎక్కించుకుని స్టేషన్‌కు తరలించారు.

# అలా అయితే పిఠాపురం నుంచి నేనే పోటీ చేస్తా..


## పవన్ కళ్యాణ్‌కు ఝలక్ ఇచ్చిన టీడీపీ నేత



**న్యూఢిల్లీ:** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం హాట్ టాపిక్‌గా మారింది. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఇక్కడి నుంచి పోటీ చేస్తానని చెప్పడంతో టీడీపీలో అసమ్మతి చెలరేగింది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకే పిఠాపురం టికెట్ ఇవ్వాలని ఆయన వర్గీయులు ఆందోళనలు చేశారు. దీంతో టీడీపీ అధినేత చంద్రబాబు కలుగజేసుకుని అసమ్మతిని చల్లార్చారు. కానీ ఇంతలోనే పవన్ కళ్యాణ్ నిర్ణయం మార్చారు. మోదీ, అమిత్ షా సూచిస్తే పిఠాపురం వదిలేసి కాకినాడ ఎంపీగా పోటీ చేస్తానని నిన్న జరిగిన మీటింగ్‌లో పవన్ ప్రకటించారు. కాకినాడ ఎంపీ అభ్యర్థి ఉదయ్‌ను పిఠాపురం ఎమ్మెల్యేగా పోటీ చేయిస్తానని తెలిపారు. ఇలా ఉన్నట్టుండి పవన్ కళ్యాణ్ తన మాట మార్చడంతో వర్మ సీరియస్ అయ్యారు. పవన్ కళ్యాణ్ తప్ప ఎవరు పోటీకి దిగినా టీడీపీ నుంచి తానే పోటీ చేస్తానని స్పష్టం చేశారు.సుమారు 20 ఏండ్లుగా టీడీపీ కోసం పనిచేస్తున్నా అని వర్మ తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలతో పవన్ కళ్యాణ్ కోసం తన సీటు త్యాగం చేశానని చెప్పారు. ఎంతో బాధతో ఈ స్థానాన్ని వదులుకున్నానని.. పవన్ గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. పిఠాపురంలో పవన్ తప్ప వేరే ఎవరొచ్చినా వాళ్ల పల్లకీ మోయనని తేల్చి చెప్పారు. పవన్ కళ్యాణ్ కాకుండా ఎవరు పోటీలోకి వచ్చినా.. తానే పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. పవన్ ఎంపీగా వెళ్తే తనను పిఠాపురం నుంచి పోటీ చేయమని చంద్రబాబు సూచించారని కూడా చెప్పుకొచ్చారు.

# ఎన్నికల ఉల్లంఘన జరిగితే 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా నిర్వాహకులకు నోటీసులు

## : ఏపీ సీఈవో







**అమరావతి :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను ఎన్నికల ప్రచారానికి వాడుకున్నట్లు తేలితే ఎన్నికల ఉల్లంఘన కింద నిర్వాహకులను నోటీసులు ఇస్తామని ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. బుధవారం ఆయన ఎన్నికల నిబంధనలపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఇటీవల విడుదలైన సినిమా ట్రైలర్‌లో జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్ ప్రచారానికి వాడుకుంటున్నారని మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధాన మిచ్చారు. సినిమా ట్రైలర్‌ను ఇంకా తాము చూడలేదని, ఒకవేళ ఉద్దేశపూర్తకంగా చిత్రీకరణ జరిగిందా? లేదా అనే అంశాన్ని పరిశీలించి ఉల్లంఘన జరిగితే నోటీసు జారీ చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత మూడురోజుల్లో 385 కేసులు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.

46 మంది వాలంటీర్లు, కాంట్రాక్టు, రెగ్యులర్ ఉద్యోగులపై ఫిర్యాదులు రాగా వీరిలో 40 మంది వాలంటీర్ల సస్పెండ్ చేశామని, మరికొంతమందికి లీగల్ నోటీసులు ఇచ్చామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ విధించామని, అనుమతి లేకుండా ప్రచారాలు,రోడ్‌షోలు చేయడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. అనుమతి కోసం సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు .ఇటీవల పల్నాడులో ప్రధాని మోదీ పర్యటనలో జరిగిన భద్రత లోపంపై ఆయన స్పందిస్తూ ఆ అంశం ఎన్నికల సంఘం పరిధిలోకి రాదని, పీఎం భద్రత హోం మినిస్టర్, ఎస్పీజీ పరిధిలో ఉంటుందని వారే చర్యలు తీసుకుంటారని వివరించారు.

# జన్ అధికార్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన పప్పు యాదవ్



**పాట్నా:** బీహార్ నాయకుడు పప్పు యాదవ్ లోక్‌సభ ఎన్నికలకు ముందు కీలక నిర్ణయం తీసుకున్నారు. జన్ అధికార్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. బుధవారం ఢిల్లీలో అధికారికంగా ఆ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆశీస్సులతో తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసినట్లు పప్పు యాదవ్ తెలిపారు. ప్రస్తుతం రాహుల్ గాంధీని మించిన ప్రత్యామ్నాయం లేదంటూ ఆయనను ప్రశంసించారు. ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని తెలిపారు. లాలూ, కాంగ్రెస్‌తో కలిసి లోక్‌సభ ఎన్నికలతోపాటు 2025లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని అన్నారు.కాగా, పప్పు యాదవ్ గతంలో ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీ, లోక్ జనశక్తి పార్టీలో ఉన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాల కారణంగా ఆర్జేడీ నుంచి ఆయనను బహిష్కరించారు. 2015 బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నితీష్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్ కూటమికి వ్యతిరేకంగా జన్ అధికార్ పార్టీని ఆయన స్థాపించారు. మరోవైపు లాలూ ప్రసాద్ యాదవ్,
తేజస్వీ యాదవ్‌ను పప్పు యాదవ్ మంగళవారం కలిశారు. దీంతో ఆయన ఆర్జేడీ గూటి కి తిరిగి రావచ్చన్న ఊహాగానాలు వినిపించాయి. అయితే జన్ అధికార్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన పప్పు యాదవ్ ఆ పార్టీలో చేరారు.

# సీఏ ఇంటర్, ఫైనల్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పు

**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. సీఏ ఫౌండేషన్, ఇంటర్, ఫైనల్ పరీక్షలను రీ షెడ్యూల్ చేసింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం సీఏ ఇంటర్, గ్రూప్1 పరీక్ష మే 3, 5, 9 తేదీల్లో, గ్రూప్ 2 పరీక్ష మే 11, 15, 17 తేదీల్లో నిర్వహించనున్నారు. సీఏ ఫైనల్, గ్రూప్ 1 పరీక్షను మే 2, 4, 8 తేదీల్లో, గ్రూప్ 2 పరీక్షను మే 10, 14, 16 తేదీల్లో నిర్వహించనున్నారు. తాజా షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు ఉండ బోదని ఐసీఏఐ స్పష్టం చేసింది.

## సింహంతో జూ కీపర్ టగ్ ఆఫ్ వార్ గేమ్.. ఎవరు గెలిచారంటే..? ఫన్నీ వీడియో



**న్యూఢిల్లీ:** సింహం అడవికే రారాజు. దాన్ని చూస్తేనే ఒంట్లో వణుకుపుడుతుంది. దాని గర్జన వింటే ఏకంగా ఆమడ దూరం పడిగెడతాం. అలా ంటిది ఓ వ్యక్తి ఏకంగా సింహంతో టగ్ ఆఫ్ వార్ ఆట ఆడాడు. షాక్ అవుతున్నారా..? మీ రు విన్నది నిజమే.జూ కీపర్ జే బ్రూవర్ అడ వికి రారాజైన సింహంతో టగ్ ఆఫ్ వార్ ఆడా డు. వీరి మధ్య జరిగిన ఉత్సాహభరితమైన ఈ ఆటకు సంబంధించిన ఫన్నీ వీడియో ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఈ గేమ్‌లో ఎవరు విన్ అవుతారా అని ఆసక్తిగా ఎదురుచూశారు. అయితే, చివరికి మాత్రం సింహమే గెలిచింది. ఈ గేమ్‌లో తాను ఓడిపోయినట్లు జే బ్రూవర్ ఒప్పుకున్నాడు. నెక్స్ట్‌టైమ్ తప్పకుండా గెలుస్తా అంటూ తనకు తాను సర్ది చెప్పుకున్నాడు. ఈ 'లయన్ టగ్ ఆఫ్ వార్' వీడియో ఇప్పుడు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. వీడియోను షేర్ చేసిన ఒక్కరోజులోనే మూడు లక్షల మందికి పైగా వీక్షించారు. వేలల్లో లైక్స్ వచ్చాయి. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఈ వీడియోను చూసేయండి.

## కారును హెలికాప్టర్ మాదిరిగా మార్చిన వ్యక్తి.. అధికారులు ఏం చేశారంటే?



**లక్నో:** ఒక వ్యక్తి పాత కారును హెలికాప్టర్ మాదిరిగా మార్చాడు. గమనించిన ట్రాఫిక్ పోలీసులు దానిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆ వ్యక్తికి జరిమానా విధించారు. ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్‌లో ఈ సంఘటన జరిగింది. ఖజూరి బజార్‌లో నివసించే ఈశ్వర్ దీన్ వినూత్నంగా ఆలోచించాడు. తన కారును హెలికాప్టర్ మాదిరిగా తీర్చిదిద్దాడు. దానికి ఆ మేరకు రంగులు వేయించేందుకు వర్క్ షాపు నుంచి తీసుకెళ్లాడు.కాగా, హెలికాప్టర్ మాదిరిగా మార్చిన ఆ కారును ట్రాఫిక్ పోలీసులు అడ్డుకున్నారు. దానిని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహన చట్టం నిబంధనలు ఉల్లంఘించినందుకు రూ.2,000 జరిమానా విధించారు. హెలికాప్టర్ మాదిరిగా ఉన్న తోక భాగాన్ని తొలగింపజేశారు. ఈశ్వర్ ఆ చలానా కట్టడంతో కారును విడిచిపెట్టారు.మరోవైపు వివాహ వేడుకలు, ఇతర కార్యక్రమాలకు అద్దెకు ఇచ్చి కొంత అదనంగా సంపాదించడం కోసం కారును హెలికాప్టర్ మాదిరిగా తీర్చిదిద్దినట్లు ఈశ్వర్ తెలిపాడు. తమ ప్రాంతంలో ఇలాంటి తరహా వాహనాలు చాలా ఉన్నాయని చెప్పాడు. దీని కోసం ఇప్పటికే సుమారు రూ.2.5 లక్షలు ఖర్చు చేసినట్లు అతడు వాపోయాడు.

## బీఆర్ఎస్ కార్యకర్తపై దాడి.. మెట్‌పల్లి జడ్పీటీసీ భర్తపై కేసు



**హైదరాబాద్ :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి జడ్పీటీసీ భర్త కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డిపై కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. గతంలో బీఆర్ఎస్ కార్యకర్త గొర్రె మల్లేశంపై జడ్పీటీసీ భర్త దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బీఆర్ఎస్ నేతలు కల్వకుంట్ల సంజయ్, బాజిరెడ్డి గోవర్దన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడితే సహించేది. లేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారు తెలిపారు.

## ఘోర బస్సు ప్రమాదం.. 14 మంది మృతి



**చైనా:** చైనా ఘోర బస్సు ప్రమాదం సంభవించింది. ఉత్తర చైనాలోని షాంగ్సీ ప్రావిన్స్ ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఎక్స్‌ప్రెస్‌వే టన్నెల్ బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పది మందికి పైగా మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు.


స్థానిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. హుబేయ్ ఎక్స్‌ప్రెస్‌వేపై మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు 51 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు టన్నెల్ ఇంటీరియర్ వాల్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో 14 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సుమారు 37 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయ పడ్డారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## భారత ప్రజాస్వామ్యానికి రాబోయే లోక్‌సభ ఎన్నికలు కీలకం: సీతారాం ఏచూరి



**న్యూఢిల్లీ:** భారత్‌లోని లౌకిక , ప్రజాస్వామ్య వాదాన్ని పరీక్షించేందుకు రాబోయే లోక్‌సభ ఎన్నికలు కీలకమైనవని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. ఎందుకంటే గడిచిన పదేళ్లలో ప్రజాస్వామ్య మూలస్తంభాలపై దాడి జరిగినట్లు ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి పాపులారిటీ వస్తోందని, అయితే ఎన్నికల్లో అన్ని పార్టీలకు అవకాశం దొరకడం బట్టి భవిష్యత్తు ఉంటు ందన్నారు. ఈ దేశ అస్థిత్వవాదానికి రాబోయే ఎన్నికలు నిదర్శనంగా నిలుస్తా యన్నారు.

# కలనెరవేరేనా..?.. టైటిల్‌పై కన్నేసిన పంజాబ్, ఢిల్లీ

ఐపీఎల్-17వ సీజన్‌కు మరో రెండు రోజుల్లో తెరలేవబోతున్నది. జట్లన్నీ అస్త్రశస్త్రాలతో సిద్ధమ వుతున్నాయి. టైటిల్ గెలుపు లక్ష్యంగా ప్రణాళిలు రచిస్తున్నాయి. ఇప్పటి వరకు 16 సీజన్లు జరుగగా ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ ఐదేసి సార్లు ట్రోఫీని ఎగురేసుకుపోయాయి. లీగ్‌లో అత్యంత విజయవంతమైన జట్లుగా చరిత్ర్ాకెక్కిన ముంబై, చెన్నైని నిలువరిస్తూ ఈసారి కొత్త విజేత పుట్టుకొచ్చే అవకాశం కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అందని ద్రాక్షగా ఇన్నేంఢ్ల నుంచి ఊరిస్తూ వస్తున్న ఐపీఎల్ ట్రోఫీని దక్కించుకునేందుకు పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపి టల్స్ తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. యువకులు, స్టార్ క్రికెటర్ల మేళవింపుతో సమ వుజ్జీలుగా కనిపిస్తున్న ఈ రెండు జట్లు ఈసారైనా కప్ కల నెరవేర్చు కునేందుకు తహతహలాడు తున్నాయి. ఈ నేపథ్యంలో జట్ల బలబలాలపై ప్రత్యేక కథనం. పంజాబ్ కింగ్స్: పేరులో కింగ్స్ ఉన్నా..సీజన్ సీజన్‌కు పంజా బ్‌కు అదృష్టం కలిసి రావడం లేదు. స్టార్లు, యువకులతో కనిపి స్తున్నా..పంజాబ్ జట్టు నిలకడలేమి సమస్యతో సతమ తమవుతున్నది. హార్డ్ హిట్టర్ శిఖర్ ధవన్ కెప్టెన్సీలో బరిలోకి దిగుతున్న పంజాబ్ ఈ సారైనా తమ పంజా పవర్ ఏంటో చూపించేందుకు తహతహ లాడు తున్నది. సరిగ్గా పదేండ్ల క్రితం 2014లో చివరి సారి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన పం జాబ్..మళ్లీ టాప్-4లో నిలువ లేకపోయింది. గత సీజన్‌లో ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకున్న ధవన్‌సేన.. ఈ సారి మెరుగైన ప్రదర్శన కోసం పోటీకి దిగు తున్నది. వేలంలో భారీగా ఖర్చు పెట్టిన కింగ్స్ యాజమాన్యం..క్రిస్ వోక్స్, హర్షల్ పటేల్, రిలీ రొసో, శశాంక్‌సింగ్, తనయ్ త్యాగరాజన్ లాంటి క్రికెటర్లను తీసుకుంది. వీరికి తోడు జానీ బెయిర్‌స్టో ఈ సీజన్‌కు పూర్తి అందుబాటులో ఉండటం పంజాబ్‌కు కలిసి రానుంది.బలం: పంజాబ్‌కు ప్రస్తుతం బ్యాటింగ్ బలంగా కనిపిస్తున్నది. టాపార్డర్ బ్యాటర్లు శిఖర్ ధవన్, జానీ బెయిర్‌స్టో, రిలీ రోసోతో బందోబస్త్‌గా ఉంది. వీరికి తోడు మిడిల్‌లో లివింగ్‌స్టోన్, సికిందర్ రజా, సామ్ కరాన్ తమదైన రోజున మ్యాచ్‌ను ఒంటి చేత్తో మలుపు తిప్పడంలో సిద్ధహస్తులు. వికెట్‌కీపర్, బ్యాటర్ జితేశ్‌శర్మ ఇటీవలి ఫామ్ పంజాబ్‌కు అదనపు బలం. బలహీనత: లీగ్‌లో స్పిన్నర్లదే హవా. అలాంటిది పంజా బ్‌కు రాహుల్ చాహర్, హర్‌ప్రీత్ బ్రార్ తప్ప నాణ్యమైన స్పిన్నర్లు లేకపోవడం ఒకింత వెలితిగా కనిపిస్తున్నది. గత సీజన్‌లో వీరిద్దరు కలిసి 17 వికెట్లు పడగొట్టగా, ఈ సీజన్‌లో వీరి ప్రదర్శన ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. లివింగ్‌స్టోన్, రజా రూపంలో పార్ట్‌టైమ్ స్పిన ర్లు ఉన్నా..పంజాబ్‌కు స్టార్ స్పిన్నర్ల కొరత వేధిస్తున్నది.ఢిల్లీ క్యాపిటల్స్: స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్ గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి రావడం ఢిల్లీకి కొండంత బలం చేకూర్చింది. అయితే అన్నీ ఉన్నా..అల్లుడి నోట్లో శని అన్నట్లు పేపర్ మీద బలంగా కనిపిస్తున్న ఢిల్లీ మైదానంలో ఆకట్టకో లేకపోతున్నది. హిట్టర్లతో దట్టంగా కనిఎి స్తు న్నా..అనుకున్న మేర ఫలితాలు అందు కోలేకపోతున్నది.బలం: పంత్ రావడం ఢిల్లీకి కొత్త ఊపు తీసుకురాగా, అతని కెప్టెన్సీ జట్టుకు అదనపు బలం కానుంది. వార్నర్, హెట్‌మైర్, మిచెల్ మార్ష్, పృథ్వీషా లాంటి హార్డ్ హిటర్లు బ్యాట్లు ఝులిపిస్తే ఢిల్లీకి తిరుగు ఉండకపోవచ్చు. వీరికి రికీ భుయ్, అభిషేక్ , హొూప్, స్టబ్స్ జత కలిస్తే ఢిల్లీ ధోకా లేన ట్లే.బలహీనత: కుటుంబ కారణాలతో హ్యారీ బ్రూక్ పూర్తిగా సీజ న్‌కు దూరం కావడం ఢిల్లీకి ఒక రకంగా ఎదురుదెబ్బ అని చెప్పొచ్చు. పేసర్ ఎన్రిచ్ నోర్జె ఫిట్‌నెస్‌పై సందేహాలు ఉన్నాయి. ముకేశ్, ఖలీల్ రాణించడంపై ఢిల్లీ గెలుపు అవకాశాలు ఆధారపడి ఉన్నాయి.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ మార్కెట్లు బుధవారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య సూచీలు ఉదయం స్వల్ప లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో మళ్లీ పుంజుకున్నాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 72,036.86 వద్ద లాభంతో ప్రారంభమైంది. కొద్దిసేపటి 71,674.42 పాయింట్ల కనిష్ఠానికి చేరుకున్న సెన్సెక్స్.. ఇంట్రాడేలో 72,402.67 పాయింట్ల గరిష్ఠానికి పెరిగింది. చివరకు 89.64 పాయింట్ల లాభంతో 72,101.69 వద్ద ముగిసింది.

నిఫ్టీ 21.60 పాయింట్లు పెరిగి 21,839.10 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,563 షేర్లు పెరగ్గా.. 2,064 షేర్లు పతనమయ్యాయి. మరో 119 షేర్లలో మార్పులు కనిపించలేదు. నిఫ్టీలో ఐషర్ మోటార్స్, మారుతీ సుజుకీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, ఓఎన్‌టీసీ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. టాటా స్టీల్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, సిప్లా నష్టపోయాయి. సెక్టార్లలో ఆటో, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్ ఒక్కోటి 0.5 నుంచి ఒకశాతం శాతం పెరిగాయి. మెటల్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం పతనమైంది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి.



# చాట్‌జీపీటీతో ప్రజలకు వేగంగా సమాచారం.. గూగుల్‌తో పోటీపై ఆసక్తి లేదు

## : ఓపెన్‌ఏఐ సీఈవో సాం ఆల్ట్‌మన్

ఆన్‌లైన్ సెర్చ్‌లో రెండు దశాబ్ధాలుగా సెర్చింజన్ దిగ్గజం గూగుల్ ఆధిపత్యం చెలాయిస్తోంది. ఏ సమాచారం కావాలన్నా యూజర్లు గూగుల్ చేయడం సర్వసాధారణమైంది. చాట్‌జీపీటీ, బింగ్, బార్డ్ వంటి ఏఐ టూల్స్ రాకతో ప్రజలు సమాచారాన్ని సేకరించే పద్ధతి మారుతుందని భావిసు న్నారు. ఇక సెర్చింజన్ దిగ్గజం గూగుల్‌పై చాట్‌జీపీటీ క్రియేటర్, ఓపెన్‌ఏఐ సీఈవో సామ్ ఆల్ట్ మన్ కీలక వ్యాఖ్యలు చేశారు. గూగుల్‌కు పోటీ ఇవ్వాలనే ఆలోచన, గూగుల్ సెర్చ్‌కు నకలును క్రియేట్ చేయడం కిక్ ఇచ్చే ఐడియా కాదని అన్నారు.మెరుగైన రీతిలో వేగవంతమైన సమాచారం ఇవ్వడం పట్లే తాను ఆసక్తి కనబరుస్తానని ఆల్ట్‌మన్ చెప్పుకొచ్చారు. గూగుల్‌తో పోటీ పడటం తనకు విసుగు తెప్పిస్తుందని లెక్స్ ఫ్రిడ్‌మన్ పాడ్‌కాస్ట్‌తో మాట్లాడుతూ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఆన్‌లైన్ సెర్చ్‌లో గూగుల్ ఆధిపత్యాన్ని ఓపెన్‌ఏఐ నిలువరిస్తుందా అని ప్రశ్నించగా గూగుల్ కంటే మెరుగైన సెర్చింజన్‌తో ఓపెన్‌ఏఐ ముందుకొస్తే అప్పుడు ప్రజలు మెరుగైన ఉత్పత్తినే



వాడతారని బదులిచ్చారు. గూగుల్ కంటే మెరుగైన సెర్చింజన్ కోసం చాలా మంది ప్రయత్నించారని, కానీ ఇది ఓ కఠిన సాంకేతిక సమస్య, కఠిన బ్రాండింగ్ సమస్య, ఎకో సిస్టం సమస్యని పేర్కొన్నారు. అయినా గూగుల్‌కు మరో కాపీ ప్రపంచానికి అవసరమని తాను అనుకోవడం లేదని చెప్పారు. తాను చాట్‌జీపీటీతో ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సమాచారం చేరవేసేందుకే ప్రాధాన్యత ఇస్తానని ఆల్ట్‌మన్ చెప్పారు.

# ముస్తాఫా సులేమాన్‌కు మైక్రోసాఫ్ట్ ఏఐ బాధ్యతలు

శాన్ ఫ్రాన్సిస్‌కో: మైక్రోసాఫ్ట్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డివిజన్ కోసం బ్రిటీష్ నిపుణుడు ముస్తాఫా సులేమాన్ రిక్రూట్ చేశారు. ఈ విషయాన్ని మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రకటించింది. ఇన్‌ఫ్లెక్షన్ ఏఐ స్టార్ట్ అప్‌కు సులేమాన్ ప్రస్తుతం అధిపతిగా ఉన్నారు. డీప్ మైండ్ అనే ఏఐ సంస్థకు ఆయన కో ఫండింగ్ చేస్తున్నారు.



బ్రిటన్‌లో ప్రఖ్యాతి గాంచిన ఏఐ సంస్థగా డీప్‌మైండ్‌కు గుర్తింపు ఉన్నది. దీన్ని 2014లో గూగుల్ సంస్థ కొనేసింది.ఏఐ డివిజన్‌కు సులేమాన్‌ను నియమించిన మైక్రోసాఫ్ట్ సంస్థ ఆ రంగంలో మరింత దూసుకెళ్లనున్నది. అయితే ఏఐ శాఖలో గూగుల్ సంస్థ ఇంకా వెనుకంజలోనే ఉన్నది.

# స్టార్క్ బౌలింగ్‌లో భారీ సిక్స్ కొట్టిన రింకూ సింగ్.. వీడియో



**కోల్‌కతా:** ఐపీఎల్ 2024 కోసం కేకేఆర్ జట్టు రెఢీ అవుతోంది. అయితే మంగళవారం జరిగిన సెకండ్ వార్మప్ మ్యాచ్‌లో.. రింకూ సింగ్ ఓ భారీ సిక్సర్ కొట్టాడు. ప్రాక్టీస్ కోసం కోల్‌కతా జట్టు..టీమ్ గోల్డ్, టీమ్ పర్పుల్ గా పోటీ పడింది. టీమ్ గోల్డ్ తరపున రింకూ ఆడాడు. ఇక పర్పుల్ తరపున మిచెల్ స్టార్క్ బౌలింగ్ చేశాడు. ఆరంభంలో టీమ్ గోల్డ్‌ను ఇబ్బంది పెట్టిన స్టార్క్.. చివరి ఓవర్‌లో మాత్రం భారీగా పరుగులు సమర్పించుకున్నాడు.గాయం కారణంగా దశాబ్ధ కాలం నుంచి ఐపీఎల్‌కు స్టార్క్ దూరంగా ఉన్నాడు. అయితే బౌలింగ్‌లో వీక్‌గా ఉన్న కేకేఆర్ జట్టు.. ఈ సారి అతన్ని 24.75 కోట్లు పెట్టి సొంతం చేసుకున్నది. తమ బౌలింగ్ యూనిట్‌ను బలంగా మార్చుకోవాలన్న ఉద్దేశంతో స్టార్క్‌ను కేకేఆర్ కొనుగోలు చేసింది. తొలి ఓవర్‌లో ఒక్క పరుగే ఇచ్చిన స్టార్క్.. ఆ తర్వాత కొంత తడబడ్డాడు. ఇక అతను వేసిన చివర్ ఓవర్‌లో రింకూ సింగ్ ఓ భారీ సిక్సర్ కొట్టాడు. స్టార్క్ నాలుగు ఓవర్లలో 40 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నాడు.శనివారం సన్‌రైజర్స్‌తో జరిగే మ్యాచ్‌లో స్టార్క్ ఎలా తన సత్తా చాటుతాడో చూడాల్సిందే.

# ముంబై తొలి పోరుకు సూర్య దూరం

**ముంబై:** ముంబై ఇండియన్స్ స్టార్ క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌నెస్‌పై ఇంకా సందిగ్ధత నెలకొన్నది. లీగ్‌లో భాగంగా ఈ నెల 24న ముంబై, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగే తొలి మ్యాచ్‌కు సూర్య దూరం కానున్నాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకునేందుకు ప్రస్తుతం జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో అతను పునరావాసం పొందుతున్నాడు. గత డిసెంబర్‌లో గాయపడ్డ ఈ డాషింగ్ బ్యాటర్..జాతీయ జట్టుకు దూరమయ్యాడు.ఇదిలా ఉంటే మంగళవారం ఎన్‌సీఏలో సూర్య కు ఫిట్‌నెస్ పరీక్ష నిర్వహించగా, పూర్తిగా కోలుకునేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలిసింది. గురువారం మరోమారు పరీక్ష నిర్వహించి అతని ఫిట్‌నెస్‌పై నిర్ధారణ వస్తామని ఎన్‌సీఏ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో హైదరాబాద్ (మార్చి 27), రాజస్థాన్ (ఏప్రిల్ 1), ఢిల్లీ (ఏప్రిల్ 7) మ్యాచ్‌లకు కూడా సూర్య దూరమయ్యే చాన్స్ కనిపిస్తున్నది. తన గా యాన్ని సూచిస్తూ లీగ్‌కు దూరం కాబోతుండటంపై పగిలిన హృదయంతో ఉన్న ఏమోజీని సూర్య ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.

# పెర్త్‌లో భారత్, ఆసీస్ తొలి టెస్టు!

**మెల్‌బోర్న్:** భారత్, ఆస్ట్రేలియా మధ్య ఈ ఏడాది ఆఖర్లో జరిగే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తొలి పోరుకు పెర్త్ ఆతిథ్యమిచ్చే అవకా శ ముంది. ఆస్ట్రేలియా వార్తాసంస్థ సిడ్నీ మా ర్నింగ్ హెరాల్డ్ కథనం ప్రకారం ఇరు జట్ల మ ధ్య మొదటి టెస్టు పెర్త్‌లో జరిగే చాన్స్ ఉన్నట్లు పేర్కొంది. గతానికి భిన్నంగా ఈసారి నాలుగు టెస్టులకు బదులు ఐదు మ్యాచ్‌ల సిరీస్ జరుగునంది.అడిలైడ్, బ్రిస్బేన్, మెల్‌బోర్న్, సిడ్నీ వేదికలుగా మిగతా మ్యాచ్‌లు జరుగుతాయని తమ కథనంలో రాసుకొచ్చింది. అయితే భారత్, ఆసీస్ టెస్టు సిరీస్‌పై క్రికెట్ ఆస్ట్రేలియా(సీఏ) నుంచి అధికారిక షెడ్యూల్ విడుదల కావాల్సి ఉంది. నవంబర్‌లో మొదలయ్యే అవకాశమున్న సిరీస్ పూర్తి షెడ్యూల్ ఈ నెల ఆఖర్లో విడు దలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. గత నాలుగు పర్యాయాల్లో భారత్ విజేతగా నిలిచింది.




# ఢిల్లీ కెప్టెన్‌గా పంత్

**న్యూఢిల్లీ:** రానున్న సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ వ్యవహరించనున్నాడు. 2022 డిసెంబర్‌లో ఘోర కారు ప్రమాదం నుంచి బయటపడ్డ పంత్ గత 14 నెలల వ్యవధిలో ఎవరూ ఊహించని రీతిలో కోలు కున్నాడు. జాతీయ క్రికెట్ అకాడ మీ(ఎన్‌సీఏ)లో పూర్తి ఫిట్‌నెస్ సాధించిన పంత్..త్వరలో మొదలయ్యే ఐపీఎల్-17వ సీజన్‌లో ఢిల్లీని ముందుండి నడిపించనున్నాడు.'రిషబ్ పంత్ కెప్టెన్‌గా తిరిగి రావడాన్ని స్వాగతిస్తున్నాం. అతని పట్టుదల, భయంలేని తనం ఎప్పుడు బ్రాండ్ ఆఫ్ క్రికెట్‌ను శాసిస్తుంది. పంత్ ఇంత త్వరగా కోలుకోవడం పెద్దగా ఆశ్చర్యపర్చలేదు. పంత్ కెప్టెన్‌గా జట్టు నూతనోత్తేజంతో కొత్త సీజన్‌ను ప్రారంభిస్తుందని ఆశిస్తున్నాం'అని ఢిల్లీ సహ యజమాని పార్త్ జిందాల్ అన్నాడు. ఈ నెల 23న తమ తొలి మ్యాచ్‌లో ఢిల్లీ..పంజాబ్‌తో తలపడుతుంది.



# లేటెస్ట్ టెక్నాలజీపై టెక్ దిగ్గజం ఫోకస్ : మైక్రోసాఫ్ట్ ఏఐ సీఈవోగా గూగుల్ డీప్‌మైండ్ కో ఫౌండర్

టెక్ దిగ్గజాలు మైక్రోసాఫ్ట్, గూగుల్ ఏఐ రేస్‌లో దూకుడు పెంచాయి. రెండు దిగ్గజ కంపెనీలు



తమ సొంత ఏఐ చాట్‌బాట్స్ బింగ్ (కోపైలట్), బార్డ్ (జెమిని)లను లాంచ్ చేశాయి. ఇక ఏఐ టూల్స్‌ను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ ముందుకెళుతున్నాయి. ఇక జనరేటివ్ ఏఐపై మరింత ఫోకస్ పెడుతూ మైక్రోసాఫ్ట్ న్యూ ఏఐ డివిజన్‌ను డెవలప్ చేస్తోంది.ఈ న్యూ ఏఐ డివిజన్‌కు సీఈవోగా గూగుల్ డీప్‌మైండ్ కో ఫౌండర్ ముస్తఫా సులేమాన్‌ను మైక్రోసాఫ్ట్ నియమించింది. డీప్‌మైండ్‌లో అప్లైడ్ ఏఐ హెడ్‌గా పనిచేసిన సులేమాన్ నూతన నియామకంపై ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. మైక్రోసాఫ్ట్ ఏఐ డివిజన్‌కు నేతృత్వం వహించేందుకు తాను ఉత్సుకతతో వేచిచూస్తున్నానని సులేమాన్ రాసుకొచ్చారు.



## మహీంద్రా సరికొత్త ట్రాక్టర్.. ధర ఎంతో తెలుసా..?

**హైదరాబాద్ :** మహీంద్రా గ్రూపునకు చెందిన మహీ ంద్రా ట్రాక్టర్.. దేశీయ మార్కెట్లో ఓజా సిరీస్‌లో నయ ట్రాక్టర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రైతులకు ఉపయోగపడే విధంగా తక్కువ బరువుతో రూపొందించిన 4 డబ్ల్యూడీ



మహీంద్రా ఓజా 3140 మాడల్‌ను ప్రస్తుత సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టింది. 30-40 హెచ్‌పీ సామర్థ్యంతో రూపొందించిన ఈ ట్రాక్టర్ ప్రారంభ ధర రూ.7.35 లక్షలు.ఈ ధరలు తెలుగు రాష్ట్రాలకు సంబం ధించినవి. అడ్వాన్స్ గేర్ సిస్టమ్‌తో రూపొందించిన ఈ ట్రాక్టర్‌లో మొత్తంగా 24 గేర్లు ఉన్నాయి. చిన్న స్థాయి రైతులు సులభంగా, సురక్షితంగా వేగవం తం గా తమ భూమిని చదును చేసుకునే విధంగా దీనిని రూపొందించినట్లు కంపెనీ వర్గాలు వెల్లడ ించాయి. వచ్చే రబీ సీజన్‌లో ట్రాక్టర్లకు డిమాండ్ ఉంటుందని సంస్థ భావిస్తున్నది. అత్యాధునిక ప్రొజా, మైజా, రో బోజా వంటి టెక్నాలజీతో త యారైన ఈ మాడల్ పనితీరు చాలా మెరుగ్గావుంటుందని తెలిపింది.

## టీసీఎస్ ఉద్యోగులకు శుభవార్త.. పెరుగుతున్న వేతనాలు.. ఎంతో తెలుసా..?

**న్యూఢిల్లీ :** దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ ఉద్యోగులకు శుభవార్తను అందించింది. ఈ ఏడాది ఉద్యోగుల వేతనాలను 7 శాతం నుంచి 8 శాతం వరకు పెంచబోతున్నట్లు ప్రకటించింది. ఆన్‌సైట్ స్టాఫ్ సిబ్బంది వేతనాలను 2-4 శాతం వరకు సవరిస్తున్నట్లు వెల్లడించింది.అధిక పనితీరు కనబరిచిన సిబ్బంది వేతనాలను మాత్రం 12 శాతం నుంచి 15 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. పెరిగిన వేతనాలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ 6 శాతం నుంచి 9 శాతం వరకు సవరించిన సంస్థ ఈ సారి మాత్రం కొంతమేర తగ్గించింది.

## ఈ-స్కూటర్లు ప్రియం!

**న్యూఢిల్లీ :** ఎలక్ట్రిక్ స్కూటర్లు కొనుగోలు చేయాలనుకుంటున్నారా అయితే ఇప్పుడే కొనేయండి. లేకపోతే ఈ నెల చివరి నుంచి వీటి ధరలు పెరగనుండటంతో మీ జేబుకు మరిన్ని చిల్లులు పడే అవకాశాలున్నాయి. ఈవీల వినిమ యాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీం-2024లో



మార్పులు చేయడంతో ఈ స్కీం కింద సబ్సిడీలు తగ్గిపోనుండటంతో వాహన ధరలు పెంచడానికి సంస్థలు సిద్ధమవుతున్నాయి.వచ్చే నెల 1 నుంచి ద్విచక్ర వాహన విక్రయ సంస్థలు తమ వాహన ధరలను 10 శాతం వరకు పెంచనున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా వెల్లడించింది. ఇప్పుడిప్పుడే వీటికి ఆదరణ పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ధరలు పెంచడం వల్ల అమ్మకాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొంది.గతంలో ప్రకటించి ఫేమ్-2 స్కీం గడువు ఈ నెల చివరినాటికి ముగియనుండటం ఇందుకు కారణమని తెలిపింది. ఈ స్కీం కింద ద్విచక్ర వాహనాలపై రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు సబ్సిడీ లభిస్తుండేది.

## మహబూబ్‌నగర్‌లో గ్లోబల్‌లాజిక్ శాటిలైట్ ఆఫీస్

**హైదరాబాద్ :** భారత్‌లో తన వ్యాపార విస్తరణలో భాగంగా హిటాచీ గ్రూపు నకు చెందిన గ్లోబల్‌లాజిక్ తా జాగా మహ బూ బ్‌న గర్‌లో శాటిలైట్ కా ర్యా లయాన్ని ప్రారంభించింది.

# ఏఐ మానవ మేధను అధిగమించదు

## : మస్క్ అంచనాను తోసిపుచ్చిన ఏఐ గాడ్‌ఫాదర్

**హైదరాబాద్ :**ఓపెన్‌ఏఐ ఇంటరాక్టివ్ ఏఐ జనరేటివ్ టూల్ చాట్‌జీపీటీని ప్రారంభించినప్పటి నుంచి ఏఐపై టెక్ ప్రపంచంలో హాట్ డిబేట్ సాగుతోంది. ఏఐ భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని పలువురు టెక్ నిపుణులు చెబుతుండగా, ఏఐతో కొలువుల కోత తప్పదని మరికొందరు బాంబు పేల్చుతున్నారు. ఇక మరో ఐదేండ్లలో ఏఐ మానవ మేధను అధిగమిస్తుందని ఎక్స్ చీఫ్ ఎలన్ మస్క్ స్పష్టం చేశారు. మస్క్ అంచనాతో ఏఐ గాడ్‌ఫాదర్‌గా పేరొందిన మెటా ఏఐ చీఫ్ యాన్ లికున్ విభేదించారు.అదే జరిగితే, 17 ఏండ్ల వయసున్న వ్యక్తి తరహాలో కేవలం 20 గంటల ప్రాక్టీస్‌తో డ్రైవింగ్ చేయడం నేర్చుకునే ఏఐ సిస్టమ్‌లు ప్రపంచంలో ఉన్నాయని యాన్ లికున్ చెప్పారు. మన వద్ద మిలియన్ల కొద్దీ గంటల లేబుల్ శిక్షణ డేటా ఉన్నప్పటికీ, మనకు ఇంకా



పూర్తిగా స్వయంప్రతిపత్తి, విశ్వసనీయతతో కూడిన సెల్ఫ్ డ్రైవింగ్ లేదని గుర్తుచేశారు. అత్యున్నత మేథతో కూడిన ఏఐ ఆలోచనను లికున్ కొట్టిపారేయడం ఇదే తొలిసారి కాదు. మానవులను ఏఐ అధిగమిస్తోందనే మస్క్ భయం అర్ధరహితమని గతంలోనూ లికున్ తోసిపుచ్చారు.నిర్వహణా లోపం కలిగిన విమానం కంటే ఏఐ మరింత ప్రమాదకరమని, ఇది మానవాళి విధ్వంసానికి పూనుకునే సామర్ధ్యం కలిగిఉందని టకర్ కార్లసన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మస్క్ పేర్కొన్నారు. అయితే మస్క్ అంచనా సరైంది కాదని నిక్ బాస్ట్రమ్ పుస్తకం సూపర్‌ఇంటెలిజెన్స్ ప్రభావంతో వారు ఇలాంటి అంచనాలు వేస్తున్నారని వెంచర్ క్యాపిటలిస్ట్ హ్యారీ స్టెబ్బింగ్స్‌కు ఇచ్చిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో లికున్ తేల్చిచెప్పారు.

# ఫేక్ డాక్యుమెంట్లతో 21 లక్షల సిమ్‌లు.. రద్దు చేసేందుకు

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా ఫేక్ డాక్యుమెంట్లతో సుమారు 21 లక్షల సిమ్ కార్డులు జారీ అయినట్లు తమ విశ్లేషణలో తేలిందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ తెలిపింది. ఈ మేరకు సంస్థలకు అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. కొన్ని అనుమానాస్పద నంబర్ల జాబితాను విడుదల చేసి వాటి పత్రాలను తక్షణమే రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించినట్లు పేర్కొంది.రీవెరిఫికేషన్‌లో అవి బోగస్ ప్రూఫ్‌లని తేలితే సిమ్‌లను రద్దు చేయాలని సూచించింది. సంచార్ సాతీ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా 114 కోట్ల మొబైల్ కనెక్షన్‌లను డీవోటీకి చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ విభాగం విశ్లేషించింది. వాటిలో 21 లక్షల సిమ్‌కార్డులను యాక్టివేట్ చేసుకోవడానికి తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పించినట్లు గుర్తించింది.వాటిలో చాలా సిమ్‌లను సైబర్ నేరాలకు వాడుతున్నట్లు అనుమానిస్తోంది. ఇవి నిరూపి తమైతే ఆ సిమ్ కార్డులను రద్దు చేయడంతోపాటు, వాటిని వినియోగించిన ఫోన్స్ కూడా పనిచేయకుండా



చేస్తామని ఏఐ అండ్ డీఐయూ డైరెక్టర్ జనరల్ ముఖేశ్ మంగళ్ వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 1.92 కోట్ల మంది తొమ్మిది సిమ్‌కార్డుల పరిమితికి మించి కనెక్షన్లు తీసుకొన్నారు. వారిలో చాలామంది సర్వీస్ ప్రొవైడర్లకు ఇచ్చిన డేటాలో తప్పులున్నాయి.అసలు వినియోగదారులకు తెలియకుండా వారి పేరిట తీసుకొనే సిమ్ కార్డులను గుర్తించి వాటిని రద్దు చేయించడానికి సంచార్ సాతీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆయా నెంబర్లపై దర్యాప్తు సహా ఇతర చర్యలకు డీవోటీ ఇప్పటికే సర్వీస్ ప్రొవైడర్లకు డెడ్‌లైన్ విధించింది. వీటిని పూర్తిచేసే క్రమంలో భారీ సంఖ్యలో సిమ్‌కార్డులు డిస్‌కనెక్ట్ అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

ఇక ఈ మొత్తం ఆపరేషన్‌లో ఏఐ అండ్ డీఐయూ సంస్థ ఇతర చట్ట సంస్థలతో కలిసి పనిచే స్తోం ది.ఇప్పటివరకు 1.8 లక్షల మొబైల్ హ్యాండ్ సెట్లను పనిచేయకుండా చేశామని అధికారులు చెబు తున్నారు. మరోవైపు తమిళనాడు డీజీపీ శంకర్ జివాల్ మాట్లాడుతూ.. 90 శాతం సైబర్ నేరాలకు తప్పుడు సిమ్‌కార్డులనే వాడుతున్నట్లు పేర్కొన్నారు.

# దేశంలో విరివిగా పెరిగిన చేపల వినియోగం.. తాజా అధ్యయనంలో వెల్లడి

**హైదరాబాద్ :**కాలం మారుతున్నా కొద్ది ప్రజల ఆహార, అభిరుచుల్లో కూడా మార్పులు వస్తున్నాయి. గత పదిహేనేళ్ల కాలంలో దేశంలో చేపల వినియోగం 81 శాతం పెరిగింది. 2005లో 4.9 కిలోలుగా ఉన్న వార్షిక తలసరి వినియోగం 2021 నాటికి 8.89 కిలోలకు పెరిగినట్లు తాజాగా జరిగిన అధ్యయనం వెల్లడిం చింది. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ లాంటి ప్రభుత్వ విభాగాలతో కలి సి వరల్డ్ ఫిష్, ది ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఈ అధ్య యనం చేసింది.2005-06 నుంచి 2020-21 నడుమ జరిగిన ఈ అధ్య యనంలో.. దేశంలో చేపల ఉత్పత్తి కూడా రెట్టింపై 14.164 మిలియన్ టన్నులకు చేరినట్లు తేలింది. దేశీయ వినియోగం 2005-2006లో 82.36 శాతం ఉండగా, 2019-2020 నాటికి 83.65 శాతానికి చేరింది. మిగతా మొత్తం ఆహారేతర అవసరాలకు, ఎగుమతులకు ఉపయోగించినట్లు వెల్ల డైంది. ఇదిలావుంటే.. స్థానిక వినియోగానికి చేపలు, చేపల ఉత్పత్తుల దిగు మతి కూడా గణనీయంగా పెరిగినట్లు ఈ అధ్యయనం పేర్కొంది.స్థానికంగా లభించే, దిగుమతి చేసుకున్న చేపలను పరిగణనలోకి తీసుకుంటే.. దేశీయ మార్కెట్లో వినియోగించే చేపల మొత్తం పరిమాణం 120



శాతం పెరిగి 5.428 మిలియన్ టన్నుల నుంచి 11.924 మిలియన్ టన్నులకు పెరిగింది. తాజా అధ్యయనం ప్రకారం.. త్రిపురలో అత్యధికంగా చేపల వినియో గదారులు 99.35 ఉన్నారు. ఇక హర్యానాలో అత్యల్పంగా 20.55% మంది మాత్రమే చేపలను ఆహారంగా తీసుకుంటున్నారు. తూర్పు, ఈశాన్య రాష్ట్రా లతోపాటు తమిళనాడు, కేరళ, గోవాలలో చేపలు తినే జనాభా 90 శాతానికి పైగా ఉంది. ఉత్తరాది రాష్ట్రాలైన పంజాబ్, హరియాణా, రాజస్థాన్‌లలో ఈ గణాంకాలు 30 శాతం కంటే తక్కువగా ఉన్నాయి.కేరళ (53.5%), గోవా రాష్ట్రాల్లో రోజూ చేపలే తినేవారు ఎక్కువగా ఉన్నారు. వారానికి ఒకరోజు చేపలు తినేవారు అస్సాం, త్రిపుర రాష్ట్రాల్లో అధికంగా 69 శాతం చొప్పున ఉన్నారు. దేశంలో వార్షిక తలసరి చేపల వినియోగం 2029 2030 నాటికి 19.8 కిలోలకు పెరుగుతుందని తాజా అధ్యయనం అంచనా వేసింది. మొత్తానికి ప్రపంచవ్యాప్తంగా జనాభా వృద్ధిరేటు కంటే చేపల వినియోగం వేగంగా పెరుగుతున్నట్లు పేర్కొంది. ప్రజల్లో ఆరోగ్యస్పృహ విస్తరించడం ఇందుకు కారణంగా పరిశోధకులు అంచనా వేశారు.భారత్‌లో చేపలకు పెరుగుతున్న డిమాండుతో ప్రపంచంలో చేపలను అత్యధికంగా వినియోగిస్తున్న మూడో దేశంగా ఉన్నదని, అయితే ప్రపంచవ్యాప్తంగా చేపల సగటు వినియోగంతో పోల్చితే మనమింకా వెనుకబడే ఉన్నామని డైరెక్టర్ జనరల్ హిమాంశు పాఠక్ తెలిపారు.

# భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు.. ఒక్కరోజే రూ.5 లక్షల కోట్లు మటాష్

**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. 17 ఏండ్ల తర్వాత తొలిసారిగా జపాన్ సెంట్రల్ బ్యాంక్ వడ్డీరేట్లను పెంచడంతో అంతర్జాతీయ మార్కెట్లలో ఒక్కసారి అలజడి రేపింది. జపాన్ ఆర్థిక వ్యవస్థ కూడా కుంటుపడుతున్నదని వచ్చిన సంకేతాలు మదుపరులను అమ్మకాలవైపు నడిపించాయి. గ్లోబల్ మార్కెట్లకు తోడు దేశీయ సూచీలు కూడా అదే బాటపట్టాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు ఇదే ట్రెండ్‌ను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లకు తోడు బ్లూచిప్ సంస్థల షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడం కూడా పతనానికి ఆజ్యంపోశాయి. ఇంట్రాడేలో 800 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ ఒక దశలో



72 వేల దిగువకు పడిపోయింది. చివర్లో ఈ భారీ నష్టాలను తగ్గించుకోగలిగింది.మార్కెట్ ముగిసే సమయానికి 736.37 పాయింట్లు లేదా 1.01 శాతం నష్టపోయి 72,012.05 వద్ద ముగిశాయి. మరో సూచీ నిఫ్టీ కూడా 238.25 పాయింట్లు కోల్పోయి తన కీలక స్థాయి 22 వేల దిగువకు 21,817.45 వద్ద ముగిసింది. ఈవారంలోనే అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లపై నిర్ణయం తీసుకోనుండటం కూడా మదుపరులు వేచి చూసేదోరణి అవలంభించారు. స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో లక్షల కోట్ల మదుపరుల సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.4,86,777.98 కోట్లు కోల్పోయి






# ఓటీటీలోకి రాబోతున్న 'ప్రేమలు'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?



మలయాళం నుంచి వచ్చి తెలుగులో బ్లాక్ బస్టర్ అయిన చిత్రం ప్రేమలు తెలంగాణ, హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రంమాలీవుడ్‌లో విడుదలై ఒక్క కేరళలోనే రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇదే సినిమాను తెలుగులో రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తికేయ ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చాడు. మార్చి 08న తెలుగులో విడుదలైన ఈ చిత్రం ఇక్కడ కూడా పాజిటివ్ రెస్పాన్స్‌తో దూసుకుపోతుంది. ఇప్పటివరకు తెలుగులో రూ.12 కోట్లకు పైగా వసూళ్లను తీసుకువచ్చింది. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓటీటీ అప్‌డేట్ వచ్చింది.ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ సినిమా మార్చి 29 నుంచి మలయాళంతో పాటు తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రయూనిట్ నుంచి ప్రకటన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడీ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా షూటింగ్ సగానికి పైగా హైదరాబాద్‌లోనే జరుపుకోవడం విశేషం. కేరళ నుంచి తెలంగాణకు జాబ్ చేయడానికి వచ్చిన మలయాళీలు ఇక్కడ ఎలా ఉన్నారు అనే చిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా వచ్చింది.

# ఘనంగా పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'ఆర్‌సీ 16'.. ఫోటోలు వైరల్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. రామ్ చరణ్ 'ఉప్పెన' డైరెక్టర్ బుచ్చిబాబు సాన కలయికలో 'ఆర్‌సీ 16' అనే ప్రాజెక్ట్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటించనుండగా తాజాగా ఈ ప్రాజెక్ట్ బుధవారం పూజా కార్యక్రమాలు పూర్తిచేసుకుంది.ఈ సినిమా లాంఛింగ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరుగగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఆస్కార్ అవార్డు విజేత ఏ.ఆర్ రెహమాన్‌తో పాటు, మెగాస్టార్ చిరంజీవి, అల్లు అరవింద్, బోనీ కపూర్ రామ్ చరణ్ సందడి చేశారు.

మరోవైపు ఈ సినిమాకు 'పెద్ది' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి.ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాగ్రౌండ్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీమూవీ మేకర్స్ సమర్పిస్తున్నది. వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలపై వెంకటసతీశ్ కిలారు అత్యంత భారీ వ్యయంతో నిర్మించనున్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉండే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని బుచ్చిబాబు సిద్ధం చేశారని యూనిట్ సభ్యులు తెలిపారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ మొదలు కానుంది.


# డీజే టిల్లుని మించేలా..



'డీజే టిల్లు రిలీజ్ సమయంలో సినిమాపై అంతగా అంచనాలు లేవు. అందుకే టీమ్ అంతా ఎలాంటి ఒత్తిడి లేకుండా పని చేశాం. కానీ 'టిల్లు స్క్వేర్' పై మాత్రం ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. దాంతో మాపై బాధ్యత పెరిగింది. అందరం కలిసి గొప్ప చిత్రాన్ని అందించేందుకు ప్రయత్నించాం. తప్పకుండా ఈ సినిమా మీ అంచనాలను అందుకుంటుంది' అన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా మల్లిక్ రామ్ దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న 'టిల్లు స్క్వేర్' చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది.అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. ఈ సినిమాలోని 'ఓ మై లిల్లీ' అనే పాటను సోమవారం విడుదల చేశారు. అచ్చు రాజమణి స్వర పరచిన ఈ పాటను శ్రీరామ్‌చంద్ర ఆలపించారు. సిద్ధు, రవి ఆంథోని రచించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ 'వేసవి సీజన్‌లో తొలి చిత్రం కాబట్టి మాకు కలిసొస్తుందనే నమ్మకం ఉంది. ఈ సినిమాలో యువతతో పాటు ఫ్యామిలీ ప్రేక్షకుల్ని అలరించే అన్ని అంశాలుంటాయి. ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నది' అన్నారు. ఈ సినిమా రిలీజ్ కోసం తాను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నానని కథానాయిక అనుపమ పరమేశ్వరన్ చెప్పింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు ఈ చిత్రాన్ని తెరకెక్కించాయి.

# సెన్సార్ కంప్లీట్ చేసుకున్న శ్రీవిష్ణు 'ఓం భీమ్ బుష్'

టాలీవుడ్ యువ నటులు శ్రీవిష్ణు, రాహుల్ రామకృష్ణ, ప్రియదర్శి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఓం భీమ్ బుష్' లాజిక్.. ఓన్లీ మ్యాజిక్ అనేది ఈ సినిమా ఉపశీర్షిక. రీతూవర్మ హీరోయిన్‌గా నటిస్తుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు 'హుషార్' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక ఈ సినిమా మార్చి 22న




ప్రేక్షకుల ముందుకు రానుండగా తాజాగా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది.సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. ఇక ఈ సినిమాలో రీతు వర్మ, ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్య మీనన్, మరియు రచ్చ రవి ఈ సినిమాలో కీలకమైన పాత్రలో కనిపించనున్నారు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. గుప్త నిధులు కోసం సైంటిస్టులమని చెప్పి భైరవపురం అనే గ్రామంలో అడుగుపెట్టిన ముగ్గురు యువకుల కథ ఈ సినిమా.

# టిల్లన్న మ్యాడ్ పార్టీ షురూ.. అనుపమ పరమేశ్వరన్ పోస్ట్ వైరల్




టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ అనుపమ పరమేశ్వరన్ కాంబినేషన్‌లో వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ టిల్లు 2 నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్నాడు. మార్చి 29న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషనల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉంది సిద్దు టీం. తాజాగా అనుపమ పరమేశ్వరన్ టిల్లన్న మ్యాడ్ పార్టీ ఇంకో 9 రోజుల్లో షురూ అవుతుంది.టిల్లు 2 మార్చి 29న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతుంది..అంటూ కొత్త పోస్టర్ షేర్ చేసుకుంది. ఈ లుక్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఇప్పటికే షేర్ చేసిన టిల్లు 2 గ్లింప్స్‌తోపాటు టికెటే కొనకుండా, రాధికా రాధికా పాటలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు రీసెంట్‌గా రిలీజ్ చేసిన సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది..సిద్దు, అనుపమ పరమేశ్వరన్ ట్యాక్సీ రైడ్ సీన్‌తో గ్లింప్స్ షురూ కాగా.. టిల్లుకు బర్త్ డే విషెస్ చెప్పిన హీరోయిన్..గతేడాది నీ పుట్టినరోజు నువ్వెక్కడున్నావ్ అని అడుగుతుంది. ఆ తర్వాత ఫస్ట్ పార్టు సీన్లను మరోసారి చూడొచ్చు. మేం మా ఫ్రెండ్స్ అంతా కలిసి సినిమా చూసినం. నల్లమల ఫారెస్ట్.. నల్లచీర..ఏ ఫిలిం బై రాధిక.. ఏవో పాత జ్ఞాపకాలు నావి.. పాతయేగానీ తీపియైతే కావు.. అంటూ సిద్దు డైలాగ్స్ చెబుతూ అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాడు.టిల్లు 2 నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు టికెటే కొనకుండా పాటలకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది.

# ఓటీటీలోకి హృతిక్ రోషన్ 'ఫైటర్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన తాజా చిత్రం ఫైటర్ .సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథనాయికగా నటించగా.. అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25నప్రేక్షకుల ముందుకు వచ్చి డిజాస్టర్‌గా నిలిచింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది.ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ వేదికగా మార్చి 21 నుంచి అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని నెట్ ఫ్లిక్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఈ సినిమాలో హృతిక్ రోషన్ స్క్వాడ్రన్ లీడర్ షంషేర్ పఠానియా (పాటీ)గా కనిపించనుండగా.. స్క్వాడ్రన్ లీడర్ మిన్నిగా (దీపికా పదుకొనే).. గ్రూప్ కెప్టెన్ రాకేష్ జై సింగ్ పాత్రలో అనిల్ కపూర్ కనిపిం చను న్నాడు.

ఈ మూవీని వయాకామ్ 18 స్టూడి యోస్-మార్‌ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిం చాయి.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో సంషేర్ పఠానియా అలియాస్ పాటీ (హృతిక్ రోషన్) స్క్వాడ్రన్ లీడర్ గా పనిచేస్తుంటాడు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Fiat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Edil Kapra, Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35658720, RNI Reg NO: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written